



# విజయభాను




విశాఖపట్నం, గురువారం 17-12-2020 VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 84 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పోలవరంనకు నిధులు ఇవ్వండి

- జలశక్తి మంత్రితో సీఎం జగన్ భేటీ
- ఆలస్యం జరగిన కొద్ది పోలవరం ఖర్చు పెరుగుతుంది
- 2018 ఈ-బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి : సీఎం జగన్



న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి , కేంద్ర జల శక్తి మంత్రి గజేంద్ర సింగ్‌ల భేటీ ముగిసింది. పోలవరం ప్రాజెక్ట్‌ను సత్వరం పూర్తి చేయడానికి తగిన సాయం చేయాల్సిందిగా భేటీలో మంత్రిని కోరారు. బుధవారం జల శక్తి మంత్రితో భేటీ అయిన సీఎం జగన్.. పోలవరం ప్రాజెక్ట్ సవరించిన అంచనాలను ఆమోదించాలని విన్నవించారు. పోలవరం ప్రాజెక్టు సవరించిన వ్యయం, 55,656 కోట్ల రూపాయల ఖర్చును ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. భూసేకరణ, పునరావాస పనులకయ్యే ఖర్చును రీయింబర్స్ చేయాల్సిందిగా కోరారు. 2005-06తో పోలిస్తే 2017-18 నాటికి తరలించాల్సిన కుటుంబాల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. 44,574 కుటుంబాల నుంచి 1,06,006కు పెరిగిందని, అలాగే ముంపునకు గురవుతున్న ఇళ్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్న సీఎం.. దీనివల్ల ఆర్ అండ్ ఆర్‌కోసం పెట్టాల్సిన ఖర్చు భారీగా పెరిగిందన్నారు.పోలవరం నిర్మాణంకోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఖర్చులో ఇంకా 1779 కోట్ల రూపాయలను రియింబర్స్ చేయాల్సి ఉందని సీఎం జగన్ భేటీలో వెల్లడించారు. 2018 డిసెంబర్‌కు సంబంధించిన ఈబిల్లులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఏమాత్రం ఆలస్యం జరిగినా ఖర్చు ఇంకా పెరిగిపోతుందని, ఏపీకి ప్రాణాధారమైన ప్రాజెక్టు ఫలాలు వీలైనంత త్వరగా అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

సీఎం జగన్ అభ్యర్థనలపై షెకావత్ సానుకూలంగా స్పందించారు. అలానే నదుల అనుసంధానంపై ఏపీతో చర్చించాలని.. జలశక్తి శాఖ సలహాదారు శ్రీరామ్‌ను షెకావత్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో గోదావరి - కావేరి నదుల అనుసంధానంపై చర్చించేందుకు.. ఏపీకి రావాలని జలశక్తి శాఖ సలహాదారు శ్రీరామ్‌ను సీఎం జగన్ ఆహ్వానించారు.

### ఏపీ హైకోర్టు సీజేగా

## అరూప్ గోస్వామి

- దేశవ్యాప్తంగా 9 హైకోర్టులకు కొత్తగా సీజేల నియామకం
- నాలుగు రాష్ట్రాల సీజేలు బదిలీ
- మరో ఐదుగురు జడ్జీలకు సీజేలుగా పదోన్నతి
- మరో ఐదుగురు జడ్జీల బదిలీ
- సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం
- ఈనెల 14న సమావేశమైన సుప్రీంకోర్టు కొలీజియం
- రాష్ట్రపతి ఉత్తర్వులు తర్వాత అమల్లోకి బదిలీల ప్రక్రియ



న్యూఢిల్లీ, అమరావతి : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా అరూప్ గోస్వామి నియమితులయ్యారు. ప్రస్తుతం సిక్కిం హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న ఆయనను ఏపీకి, ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు సీజేగా ఉన్న జస్టిస్ మహేశ్వరిని సిక్కింకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం నిర్ణయం తీసుకుంది. జస్టిస్ గోస్వామి 1961 మార్చి 11న అసోంలోని జోర్హాట్‌లో జన్మించారు. 1985లో గువాహటి ప్రభుత్వ న్యాయకళాశాల నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు.1985 ఆగస్టు 16న న్యాయవాదిగా నమోదయ్యారు. సివిల్, క్రిమినల్, రాజ్యాంగం, ఉద్యోగ సేవలకు సంబంధించిన విభిన్న కేసులను వాదించారు. గువాహటి హైకోర్టులో 2011లో అదనపు న్యాయమూర్తిగా, 2012లో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

2019 అక్టోబరు 15న పదోన్నతిపై సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు 2004 డిసెంబరు 21న గువాహటి హైకోర్టు నుంచి సీనియర్ అడ్వొకేట్ హోదా పొందారు. 2011 నుంచి 2013 వరకు నాగాలాండ్ రాష్ట్ర న్యాయసేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. 2018 నుంచి రెండుసార్లు గువాహటి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించారు.

## 'స్వర్ణ విజయ జ్యోతి' వెలిగించి మోదీ నివాళి



దిల్లీ: దాయాది దేశం పాక్ నడ్డివిరిచి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కల్పించిన భారత్ విజయానికి నేడు 50ఏళ్లు. ఈ సందర్భంగా దిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకం వద్ద విజయ్ దివస్ 2020 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇందులో పాల్గొని 1971 నాటి యుద్ధంలో అమరులైన జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'స్వర్ణ విజయ జ్యోతి'ని మోదీ వెలిగించారు. ఈ అఖండ జ్యోతులను 1971 యుద్ధం పరమ్‌వీర్ చక్ర, మహావీర్ చక్ర పురస్కార గ్రహీత గ్రామాలతో పాటు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలకు తీసుకెళ్లనున్నారు.

1971లో తూర్పు పాకిస్థాన్‌లో స్వతంత్ర పోరు మొదలై భారత్-పాక్ మధ్య యుద్ధానికి దారితీసింది. ఇందులో పాక్‌ను భారత్ ఓడించింది. ఆ తర్వాత బంగ్లాదేశ్ ఏర్పడింది. ఆ విజయానికి గుర్తుగా ఏటా డిసెంబరు 16న విజయ్ దివస్ నిర్వహిస్తున్నారు. బుధవారం యుద్ధ స్మారకం వద్ద నిర్వహించిన వేడుకల్లో కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. ఈ ఏడాదితో భారత్ విజయానికి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'స్వర్ణ విజయ సంవత్సరం'గా పేర్కొంటూ దేశవ్యాప్తంగా వేడుకలను నిర్వహించనున్నట్లు రక్షణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.

**ప్రముఖుల నివాళులు..**

విజయ్ దివస్‌ను పురస్కరించుకుని పలువురు ప్రముఖులు అమరవీరులకు సామాజిక మాధ్యమాల వేదికగా నివాళులర్పించారు. - దేశ సార్వభౌమత్వాన్ని, గౌరవాన్ని రక్షించడంలో మన జవాన్లు చూపే అచంచలమైన నిబద్ధత, సైనికుల శౌర్యాన్ని మరోసారి గుర్తుచేసుకుందాం. 1971 యుద్ధంలో ప్రతి సైనికుడు పరాక్రమాన్ని ప్రదర్శించాడు. దేశం కోసం ఎంతోమంది జవాన్లు ప్రాణాలు అర్పించారు. వారి త్యాగాలకు యావత్ భారతావని శాశ్వతంగా రుణపడి ఉంటుంది - రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్.- విజయ్ దివస్ సందర్భంగా 1971 యుద్ధ వీరులకు ఘన నివాళులర్పిస్తున్నా. వారి శౌర్యపరాక్రమాలతో భారత చరిత్రలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించారు. ఎంతో మందికి స్ఫూర్తినిస్తూనే ఉన్నారు - ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

- భారత ఆర్మీ ధైర్యం, పరాక్రమాలకు సెల్యూట్. 1971 యుద్ధ విజయంతో మన వీర జవాన్లు సరికొత్త చరిత్ర సృష్టించారు. వారి త్యాగాలు యావత్ భారతావనికి స్ఫూర్తిదాయకం.

ప్రతి పౌరుడి గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచారు.

## విజయవాడలో భాజపా మెరుపు ధర్నా

అమరావతి: విజయవాడలో భాజపా మెరుపు ధర్నా చేపట్టింది. గతంలో కృష్ణా పుష్కరాల సందర్భంగా కూల్చివేసిన దేవాలయాలు వెంటనే పునఃనిర్మిం చాలని డిమాండ్ చేస్తూ ప్రకాశం బ్యారేజీ సమీపంలోని శనీశ్వర ఆలయం వద్ద ఆ పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లాడుతూ...పుష్కరాల సమయంలో కూలగొట్టిన



ఆలయాలన్నింటినీ తిరిగి నిర్మించాలని డిమాండ్

తరువాయి 2లో..

## ఫిబ్రవరి 23 నుంచి జేఈఈ మెయిన్

దిల్లీ: దేశంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలైన ఐఐటీలు, ఎన్ఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ మెయిన్-2021 ఎంట్రన్స్ పరీక్ష షెడ్యూల్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేశ్ పోఖ్రియాల్ బుధవారం ప్రకటించారు. ఫిబ్రవరి 23 నుంచి 26 వరకు జేఈఈ మెయిన్ పరీక్షలు జరగనున్నాయని ట్విటర్ ద్వారా వెల్లడించారు. అలాగే మొత్తం నాలుగు సార్లు జేఈఈ మెయిన్ పరీక్షలు నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. తొలిసారి ఫిబ్రవరిలో నిర్వహించనుండగా.. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో మరో మూడు సార్లు పరీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి

## గగనతలంలో నిఘా నేత్రాలు

దిల్లీ: స్వదేశీ రక్షణ పరిశ్రమకు ఊతమిస్తూ, భారత వైమానికదళ నిఘా సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) ఆరు కొత్త విమానాలను రూపొందించనుంది. వీటి ద్వారా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో భారత వైమానిక దళ నిఘా సామర్థ్యాలు మెరుగుపడనున్నాయి. ప్రభుత్వ వర్గాలు తెలిపిన సమాచారం ప్రకారం.. రూ. 10,500 కోట్లతో ప్రారంభించనున్న ఈ ప్రాజెక్టులో ఎయిరిండియా నుంచి ఆరు విమానాలను డీఆర్‌డీవో కొనుగోలు చేసి ఏఈడబ్ల్యూ అండ్ సీ బ్లాక్2 విమానాలను అభివృద్ధి చేయనుంది. వాటిలో 360 డిగ్రీల నిఘా సామర్థ్యం ఉండే రాడార్లను అమర్చనుంది. దీంతో కీలక సమయాల్లో మనకు శత్రువుల సమాచారం మన సైనిక బలగాలకు తెలుస్తుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పట్టాలెక్కనున్న నేపథ్యంలో గతంలో

తరువాయి 2లో..

### నేటి నుండి 30 వరకూ విశాఖలో

## అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన

- దేశవ్యాప్తంగా 7రాష్ట్రాలకు చెందిన 70 చేనేత హస్తకాళా సంఘాలు హాజరు
- చేనేత హస్త కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది.
- అన్ని పట్టణాల్లో చేనేత హస్తకళా ఎగ్జిబిషన్లు/మేళాలతో మార్కెటింగ్ కల్పిస్తాం.
- చేతన హస్తకళాకారులు తయారు చేసిన ప్రతి వస్తువుకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం
- సచివాలయం నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించిన పర్యాటక మంత్రి శ్రీనివాస్




అమరావతి : విశాఖపట్నం మధురవాడ శిల్పారామంలో రాష్ట్ర శిల్పారామం సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 16నుండి 30 వరకూ అఖిల భారత హేండ్లూమ్స్ క్రాఫ్ట్స్ మేళా- 2020 నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు యువజన సర్వీసుల శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు(అవంతి శ్రీనివాసరావు) వెల్లడించారు. విశాఖపట్నంలో 15రోజుల పాటు నిర్వహించే ఈఅఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన (హేండ్లూమ్స్ క్రాఫ్ట్స్ మేళాను) బుధవారం అమరావతి సచివాలయం మూడవ బ్లాకు నుండి ఆయన వర్చువల్ విధానం ద్వారా మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ హేండ్లూమ్స్ డెవలప్మెంట్ కమీషనర్ సహకారంతో ఈనెల 16నుండి 30 వరకూ 15రోజులపాటు నిర్వహిస్తు న్నారు. ఈఅఖిల భారత హేండ్లూమ్స్ క్రాఫ్ట్స్ మేళా-2020లో దేశ వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతో పాటు మధ్యప్రదేశ్,పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, ఉత్తరాఖండ్ తదితర ఏడు రాష్ట్రాలకు చెందిన సుమారు 70 చేనేత హస్తకాళాకారుల సంఘాలు పాల్గొంటున్నాయని ఆయన వివరించారు. చేనేత హస్త కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువులు,వస్త్రాలకు పెద్దఎత్తున మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించేందుకు ఇలాంటి ప్రదర్శన(మేళాలు)ఎంతగానో దోహదం చేస్తాయని మంత్రి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి పట్టణంలో చేనేత హస్తకళా ప్రదర్శన(ఎగ్జిబిషన్)లను ఏర్పాటు చేయడం ద్వారా చేనేత హస్తకళా వస్తువులకు వస్త్రాలకు మరిన్ని మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు

తరువాయి 2లో..

### రాష్ట్రంలో అవసరం ఉన్న ఏ ఒక్కరికి

## ఇసుక కొరత లేకుండా చూడాలి

### ఇసుక పై వీడియో కాన్ఫరెన్స్ లో వెల్లడించిన మైన్స్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది




విశాఖపట్నం : రాష్ట్రంలో ఏ ఒక్కరికీ ఇసుక కొరత ఉండరాదని మైన్స్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది వెల్లడించారు. బుధవారం ఇసుక పై జిల్లా కలెక్టర్లుతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పాలసీనే కొనసాగించాలన్నారు. ప్రజలకు అవసరమైన ఇసుకను స్టాక్ పాయింట్లు వద్ద నిలువ ఉంచుకోవాలని చెప్పారు. ఇసుక కావలసిన వారికి డోర్ డెలివరీ చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్య కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్ మాట్లాడుతూ కొత్త రీజ్ లు

తరువాయి 2లో..






# రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణదాస్



శ్రీకాకుళం : రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లతో ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్ జె.నివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి అని, రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, ఇది రైతు ప్రభుత్వం అని అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి నాణ్యమైన బియ్యం పంపిణీ విధానాన్ని త్వరలో ప్రారంభించబోతున్నామని, దానికి తగ్గట్టుగా మిల్లర్లు ప్రభుత్వానికి సహకరించాలని చెప్పారు. - రైతుల కోసం కొంత నష్టపోయినా సరే సహాయం చేసే గుణం మిల్లర్లు అలవరచుకోవాలన్నారు. మిల్లర్ల సమస్యలు తెలుసునని, ప్రభుత్వానికి వాటి గురించి తెలియ జేస్తామని చెప్పారు. మిల్లర్లు రైతులకు అండగా ఉండాలన్నారు. రైతులకు లాభం కలిగించే విధంగా ధాన్యం సేకరణకు సహకరించాలన్నారు. ధాన్యం సేకరణ త్వరిత గతిన చేపట్టాలన్నారు. రైతులకు సాయమందిద్దామని అన్నారు. జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయుటకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. గత ఏడాది వచ్చిన సమస్యలు ధాన్యం సేకరణకు ముందుగానే అధిగమించుటకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో కొత్తగా 44 మిల్లులు వచ్చాయన్నారు. 2.41 లక్షల టన్నుల గిడ్డంగి సౌకర్యం ప్రస్తుతం ఎఫ్.సి.ఐ వద్ద సిద్ధంగా ఉందన్నారు. 3.25 లక్షల టన్నుల గిడ్డంగి సౌకర్యం జిల్లాలో ఉందని తెలిపారు. రాష్ట్రంలో 29 శాతం తక్కువ వర్షపాతం జిల్లాలో నమోదు అయిన జిల్లా శ్రీకాకుళం జిల్లా అని, కనీసం 10 మండలాలు కరువు మండలాలుగా ప్రకటించే అవకాశం వుందని చెప్పారు. రైతులకు సాయమందించే దిశగా ప్రభుత్వం ఉచిత పంటల బీమా అందించిందన్నారు. 1075 విత్తనం జిల్లాలో దాదాపు వేయలేదన్నారు. డిడిలు సమర్పించిన వారు ధాన్యం సేకరణ ప్రారంభించాలని తెలిపారు. అత్యధికంగా రైతుల రిజిస్ట్రేషన్ జరిగినది మన జిల్లాలోనేనని, త్వరితగతిన ధాన్యం సేకరణ చేసి పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. మిల్లర్లు మంచి పేరు తెచ్చుకోవాలని, రైతులకు మంచి ధర ఇవ్వాలని, రైతుల నమోదు ప్రక్రియలో 1.37 లక్షలు మన జిల్లాలో జరిగిందన్నారు. .తేమ శాతాన్ని ప్రామాణిక యంత్రం ద్వారా పరీక్షిస్తున్నామన్నారు. మిల్లర్లకు సహకారం అందిస్తున్నామని, రైతులకు మిల్లర్లు లబ్ది కలిగించాలని కోరారు. మిల్లర్ల సంఘం అధ్యక్షులు వాసు మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని, ఇ - క్రాప్ ను అనుసంధానం చేయాలని కోరారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్,

పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఏ.కృష్ణా రావు, జిల్లా సరఫరాల అధికారి కె.వి.రమణ, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, డిసిసిబి సిఇఓ డి.సత్యనారాయణ, మార్కెటింగ్ ఎడి బి.శ్రీనివాసరావు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# వయోజన విద్య కార్యాలయం తరలింపు

### - ఉప సంచాలకులు ముద్దాడ వెంకటరమణ

శ్రీకాకుళం : పట్టణంలోని వయోజన విద్య ఉప సంచాలకుల వారి కార్యాలయం రిమ్స్ ఆసుపత్రి రోడ్ నుండి అఫీషియల్ కాలనీలో గల ఎ5 భవనంకు తరలించబడిందని ఆ శాఖ ఉప సంచాలకులు ముద్దాడ వెంకటరమణ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు తమ కార్యాలయాన్ని ఈ నెల 15న అఫీషియల్ కాలనీలో ఎ5 భవనం ( గతంలో శరణ్య మనోవితాస కేంద్రం భవనం), పోస్ట్ ఆఫీస్ ప్రక్కనకు తరలించడం జరిగిందని పేర్కొన్నారు. కావున జిల్లా అధికారులు, ప్రజలు ఈ మార్పును గమనించాలని ఆయన కోరారు. ఇకపై కార్యాలయపు ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ కొత్త కార్యాలయం నుండి జరుపబడుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

# జోనల్ అధ్యక్షుడుగా నారాయణ నియామకం

విశాఖపట్నం : ప్రజా రవాణా శాఖ, వై.ఎస్.ఆర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విజయనగరం జోన్ అధ్యక్షుడు గా మద్దిలపాలెం డిపోలో అసిస్టెంట్ మెకానిక్ గా పనిచేస్తున్న ఎ.వి.వి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు అడిషనల్ కమిషనర్ చింతా రవికుమార్ గారికి, డెప్యూటీ డైరెక్టర్ (వ్యక్తిగత) ఎం.త్రినాథ్ బాబు గారికి కమిటీ ని పరిచయం చేసారు. ఈ కమిటీ లో కార్యనిర్వాహక అధ్యక్షుడు గా ఆర్ ఇస్సాకు, ఉపాధ్యక్షుడు గా అప్పలరెడ్డి, కార్యదర్శిగా ఎస్.వి.రావు, సహాయ కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె.యల్లారావు, ప్రచార కార్యదర్శిగా జి.వి.జి.ఎస్.రావు, కోశాధికారిగా కె.దినేష్, సలహాదారుడుగా జి.పి.రావు తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎ.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు కోవిడ్ 19 ప్రభావంతో విపత్కర పరిస్థితి నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉద్యోగులను ప్రభుత్వం లో విలీనం చేసి ఉద్యోగ కుటుంబలను ఆదుకున్నరని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కు ఋణపడి ఉంటామని అన్నారు. అలాగే ప్రజలు అల్లాడుతున్న తరుణంలో కరోనా బాధితులకు రవాణా సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. తమ. నమ్మకంతో పదవి అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారు, డిప్యూటీ చీఫ్ మేనేజర్ (పి), ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని, అందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతన కమిటీ కి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# రాష్ట్రంలో కొత్తగా 14 గిరిజన రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు

### - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)



గుడివాడ : రాష్ట్రంలో కొత్తగా 14 గిరిజన రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్ లోని మంత్రి కొడాలి నానిని గుడ్లవల్లేరు మండలం డోకిపర్రుకు చెందిన జుజ్జువరపు వెంకటరత్నం కలిశారు. ఈ సందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ కృష్ణాజిల్లా ఏ. కొండూరు మండలంలోని గిరిజన పాఠశాలలో అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ను జారీ చేశారన్నారు. బీఎస్సీ బీఈడీ విద్యార్హత కలిగిన తాను కూడా టీచర్ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్నానని తెలిపారు. టీచర్ పోస్టుకు తాను ఎంపికయ్యేలా చూడాలని వెంకటరత్నం కోరారు. మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ వెంకటరత్నం అర్హతలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ తో మాట్లాడతానన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏపీ కార్పొరేషన్ ఫర్ ఔట్ సోర్సింగ్ సర్వీసెస్ ను ఏర్పాటు చేశారని చెప్పారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఈ కార్పొరేషన్ పని చేస్తుందని తెలిపారు. పారదర్శక విధానంలో స్కిల్డ్, సెమి స్కిల్డ్, అన్ స్కిల్డ్ మ్యాన్పవర్ ను గుర్తించడం జరుగుతుందన్నారు. వివిధ శాఖలు, సంస్థల అవసరాలను తీర్చే విధంగా పూర్తి శాస్త్రీయ కోణంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, వివిధ సంస్థల కార్యాలయాల్లో అవసరమైన ఔట్సోర్సింగ్ ప్రక్రియలన్నింటికీ వన్ స్టాప్ షాప్ గా కార్పొరేషన్ పని చేస్తుందని అన్నారు. కార్పొరేషన్ ద్వారా ఎంపికైన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నియామక పత్రాలను అందజేస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు 50శాతం ఉద్యోగాలను కేటాయిస్తున్నారని చెప్పారు.

మొత్తంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. ఉద్యోగులకు పూర్తిగా వేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు. ఏజెన్సీల పేరిట కమిషన్లో దోపిడీకి అడ్డుకట్ట వేసామన్నారు. మత, ప్రాంత వివక్షతకు తావు లేదన్నారు.

ఈ కార్యక్రమంలో వేమవరంలోని శ్రీ కొండాలమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కనుమూరి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూటిపాల పంచాయతీని యధావిధిగా ఉంచాలి

మాకవరపాలెం : తూటిపాల పంచాయతీ యధావిధిగా ఉంచాలని న్యాయస్ధానాన్ని ఆశ్రయించినట్లు టీడీపీ నాయకులు శీరంరెడ్డి రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ఈ పంచాయతీని రెండుగా విడదీసేందుకు చూస్తున్నారన్నారు. దీనిఐ డిపిఒకు కూడా ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.

## ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన ఎంపీ సోదరుడు మహేష్



కొయ్యూరు : విశాఖపట్నంలోని వివిధ హాస్పటల్లో ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న బాధితులను అరకు ఎంపి గొడ్డేటి మాధవి సోదరుడు, వైసిపి నేత గొడ్డేటి మహేష్ బుధవారం పరామర్శించారు. విశాఖపట్నంలోని మహాత్మా గాంధీ కేన్సర్ హాస్పిటల్లో క్యాన్సర్ సమస్యతో చికిత్స పొందుతున్న కొయ్యూరు మండల వెలగలపాలెం గ్రామానికి చెందిన కూడా లక్ష్మయ్యను, అలాగే కేజీహెచ్ లో ప్రమాదానికి గురైన చికిత్స పొందుతున్న కొయ్యూరు మండలం కించవనిపాలెం గ్రామానికి చెందిన పాస్టర్ డి.సుబ్బారావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అలాగే కిమ్స్ఐకాన్ హాస్పిటల్లో యాక్సిడెంట్ గురై చికిత్స పొందుతున్న కొయ్యూరు మండలం చెందిన విఆర్పి దుచ్చరి దేవుడును పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకొని, డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## ఢిల్లిలో రైతుల పోరాటానికి మద్దతుగా కొవ్వొత్తులతో నిరసన




నాతవరం : మంగళవారం రాత్రి నాతవరం మండలం నాతవరం ఎస్టీ కాలనీ, ఊటమల్ల గ్రామాల్లో దేశ రాజధాని డిల్లీలో రైతుల పోరాటానికి మద్దతుగా సిఐటియు, ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో కిసాన్ జ్యోతి వెలగించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం( బిజేపి )దేశ రైతాంగానికి, వ్యవసాయానికి నష్టం చేసే మూడు వ్వసాయ చట్టాలను తీసుకువచ్చిందన్నారు. వీటిని రద్దు చేయాలని నేటికి 19 రోజులగా ఢిల్లిలో ఉద్యమిస్తుంటే నేటికి కేంద్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఇది కేవలం రైతుల పోరాటమే కాదు, దేశ భవిష్యత్ కోసం జరుగుతున్న పోరాటమన్నారు. కావున ఈ పోరాటానికి యావత్ ప్రజలు మద్దతుగా నిలివాలని కోరారు. ఏపి రైతు సంఘం నాతవరం మండల నాయకులు పల్లి చిన్నారావు మాట్లాడుతూ రైతాంగ పోరాటానికి యావత్ ఉద్యోగ, కార్మిక,మేదావులు అండగా నిలవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా సానుకూలంగా స్వందించి చట్టాలను రద్దు చేయాలన్నారు. లేకుంటే ఈ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఊటమల్ల బాస్కరరావు, సూరిబాబు, నాతవరం రాంబాబు, నాగరమణి, బుజ్జి తదితర్లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఫిబ్రవరి 23 నుంచి జేఈఈ మెయిన్

ప్రకటించారు. తదుపరి సెషన్లలో పరీక్షలు జరిగే తేదీలను తర్వాత ప్రకటిస్తామన్నారు. ప్రతి సెషన్ పరీక్షా ఫలితాలను నాలుగైదు రోజుల్లోనే ప్రకటించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు.

తెలుగు, ఇంగ్లీష్, హిందీ, బెంగాలీ, గుజరాతీ, అస్సామీ, కన్నడ, మరాఠీ, పంజాబ్, తమిళ్, ఉర్దూ, ఒడియా, మలయాళం.. ఇలా మొత్తం 13 భాషల్లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ జరగనుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ సారి పరీక్ష విధానంలో కూడా మార్పులు చేశారు. 90 ప్రశ్నలకు గాను 75 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుందని, లేదంటే కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథ్స్ విభాగాల్లో 30 ప్రశ్నలకు 25 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎవరైనా విద్యార్థి నాలుగుసార్లూ పరీక్షకు హాజరైతే ఎందులో ఎక్కువ మార్కులు వస్తే దాన్ని జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. జేఈఈ మెయిన్ కోసం డిసెంబర్ 16 నుంచి జనవరి 16 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చొన్నారు. అప్లికేషన్ ఫారంలను %jeemain.nta.nic.in% నంచి డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.

### రాష్ట్రంలో అవసరం ఉన్న ఏ ఒక్కరికి

## ఇసుక కొరత లేకుండా చూడాలి

అవసరమైతే ప్రతిపాదనలు పంపాలన్నారు. రాబోయే రోజుల్లో గృహాలు నిర్మాణాలకు ఇసుక అవసరమౌతుందని, సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఏ సమస్యలు లేకుండా ఇసుక సరఫరా చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ ఇసుక సరఫరాకు జిల్లాలో ఏ విధమైన సమస్య లేదన్నారు. బుకింగ్ లో ఏ విధమైన సమస్యలు లేవని తెలిపారు. ఇసుక కావలసిన వారికి డోర్ డెలివరి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన ఇసుకను శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాల నుండి తీసుకువస్తున్నట్లు ఆయన వివరించారు. జిల్లాలో ఏ విధమైన సమస్యలు లేవని చెప్పారు. ఈ సమావేశంనకు జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మైన్స్ శాఖ ఉప సంచాలకులు సత్తిబాబు, విశాఖపట్నం, అనకాపల్లి సహాయ సంచాలకులు డివిఎస్ఎన్ రాజు, ప్రకాష్ కుమార్ పాల్గొన్నారు.

### నేటి నుండి 30 వరకూ విశాఖపట్నంలో

## అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన

తీసుకోనుందని స్పష్టం చేశారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత హస్తకళాకారులను ఆదుకునేందుకు పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బిసి కులాలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి కోసమే 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.వీటి ద్వారా వివిధ బిసి కులాలకు చెందిన వారంతా రానున్న రోజుల్లో ఆర్థికంగా సామాజికంగా రాజకీయ పరంగా మరింత అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఏర్పడుతుందని చెప్పారు. చేనేత హస్తకళాకారులు తయారు చేసే ప్రతి వస్తువును,వస్త్రానికి పూర్తి స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని పర్యాటక సాంస్కృతిక యువజన సర్వీసుల శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పునరుద్ఘాటించారు.

ఈఅఖిల భారత హేండ్లూమ్స్ క్రాఫ్ట్ మేళా-2020 వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక మరియు యువజన సర్వీసుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా.రజత్ భార్గవ,రాష్ట్ర పర్యాటక శాఖ ఎండి ప్రవీణ్ కుమార్,శిల్పారామం సిఇఓ జయరాజు,పర్యాటకశాఖ సాంస్కృతిక యువజన సర్వీసుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో భాజపా మెరుపు ధర్నా

చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చర్చిల నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలు వెల్లడించిన సోము వీర్రాజు వైకాపా ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. "చంద్రబాబు హయాంలో పుష్కరాల పేరు చెప్పి అనేక ఆలయాలు పడగొట్టారు. ఆనాడు భాజపాలో ఉన్న వెల్లంపల్లి శ్రీనివాస్ ఆలయాలు కట్టాలంటూ ఆందోళన చేశారు. ఇప్పుడు దేవాదాయశాఖ మంత్రిగా దర్గాలు కడతామని చెబుతున్నారు. సీఎం జగన్‌కు హిందూ సంప్రదాయాలపై నమ్మకం, గౌరవం లేదు. చంద్రబాబు కూడా పడగొట్టిన ఆలయాలపై మాట్లాడాలి. దర్గాలకు రూ.5కోట్లు, చర్చిల నిర్మాణాలకు రూ.24 కోట్లు కేటాయించారు. చర్చిల నిర్మాణానికి ప్రభుత్వ ధనాన్ని ఏవిధంగా వినియోగిస్తున్నారు. రాష్ట్రంలో దేవాదాయశాఖ పనితీరు ఆందోళనకరంగా ఉంది. మంత్రి వెల్లంపల్లి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి" అని సోము వీర్రాజు డిమాండ్ చేశారు. రేపు అమరావతిలో జరిగే బహిరంగసభకు మద్దుతగా భాజపా నుంచి ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## గగనతలంలో నిఘా నేత్రాలు

యూరోపియన్ సంస్థ నుంచి ఎయిర్‌బస్ 330 రవాణా విమానాలను కొనుగోలు చేయాలనుకున్న ప్రతిపాదన పక్కన పెట్టినట్లేనని వారు తెలిపారు. గతంలో ఈ 330 రవాణా విమానాల్లో ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టంలను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. కానీ అది ముందుకు సాగలేదు. ప్రస్తుతం ఎయిరిండియా నుంచి తీసుకోనున్న ఆరు విమానాలను రక్షణ వ్యవస్థకు అనువుగా తయారు చేసేందుకు వాటి తయారీదారులైన ఓ యూరోపియన్ సంస్థ వద్దకు పంపనున్నట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. 'ఆత్మనిర్భర్ భారత్'ను పోత్సహించే విధంగా ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. డీఆర్‌డీవోకు ఉన్న గత అనుభవాలతో ఈ ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని యోచిస్తోంది. గతంలో డీఆర్‌డీవో అందించిన రెండు 'నేత్ర' విమానాలు కూడా శత్రు కార్యకలాపాలపై నిఘా ఉంచేందుకు అద్భుతంగా పనిచేస్తున్నాయి.

## జిల్లాలో12 లక్షల తెల్లకార్డులు పారదర్శకంగా పంపిణీ

### సంయుక్త కలెక్టరు ఎం.వేణుగోపాలరెడ్డి



విశాఖపట్నం : జిల్లాలో 12 లక్షల బియ్యం కార్డులను పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగిరిదని సంయుక్త కలెక్టరు ఎం.వేణుగోపాలరెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశముల ననుసరించి రేషన్ కార్డులలోని యూనిట్లను ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేయడం జరిగిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకున్న పదిరోజులలోగా బియ్యం కార్డు జారీ చేస్తున్నట్లు చెప్పారు. జూన్ మాసం నుండి ఇప్పటి వరకు 36,509 మందికి కొత్త కార్డులు, 22,802 మందికి పాత కార్డు నుండి విభజించి కొత్త కార్డులు జారీ చేశామన్నారు. 1,27,987 మంది కుటుంబ సభ్యులను కొత్తగా చేర్చగా 382 మందిని తొలగించామని చెప్పారు. సరకు లేక పోవడం, నాసిరకం సరకు, అధికరేట్లు, తూకంలో తేడాలు, అక్రమరవాణాల పై వచ్చిన ఫిర్యాదుల పై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పౌర సరఫరాల అధికారి కె.శివప్రసాద్ నివేదికను సమర్పిస్తూ గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యలను చదివి వినిపించారు. బహిరంగ మార్కెట్ లో నిత్యావసరాల లభ్యత, ప్రజాపంపిణీ వ్యవస్థ, నిత్యావసర సరుకుల రవాణా, రేషన్ షాపుల వివరాలు తదితర వివరాలను తెలియజేశారు. కమిటీ సభ్యులు, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు కె.వెంకటరమణ మాట్లాడుతూ నిల్వ వుండిపోయిన కిరోసిన్ పై తగిన చర్యలు తీసుకోవాలని, కొన్ని చోట్ల సరుకును డబ్బాల ద్వారా కొలిచి ఇస్తున్నారని, తూనిక ద్వారానే ఇచ్చేట్టు, తూనికలు కొలతల శాఖ తనిఖీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినియోగదారుల సంక్షేమ సంఘాల భవన నిర్మాణానికి నిధులు మంజూరై వున్నందున స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకోవలసినదిగా అభ్యర్థించారు. సభ్యులు మాట్లాడుతూ రైతు బజార్లలో పారిశుధ్యం మెరుగు పరచాలని, ధరల పట్టికలను ఉదయాన్నే సరిచేయించాలని కోరారు. ఏజెన్సీలోరోడ్లపై దుకాణాలను తీయించాలని, కల్తీని అరికట్టేందుకు తరచూ తనిఖీలు నిర్వహించాలని, కేసులు పెట్టాలని, రేషన్ షాపులకు మంగళవారం శలవు పునరుద్ధరించాలని, వినియోగ దారుల క్లబ్బులను చైతన్యవంతం చేయాలని, వినియోగ

దారుల హక్కులు, పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

## సీనియర్ పాత్రికేయులు వార్త ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం



గాజువాక : సీనియర్ పాత్రికేయులు ఎం వి జి ప్రసాద్ హఠాత్ మరణం చెందడం తనని ఎంతగానో బాధించిందని ఒక మంచి మిత్రుడు , శ్రేయోభిలాషిని కోల్పోయానని జీవీఎంసీ 72 వ టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు సాలపు రామారావు ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం ప్రసాద్ నివాసంలో ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ప్రగడ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సాలపు రామారావు మాట్లాడుతూ ప్రసాద్ కు తనకి ఉన్న స్నేహ బంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రసాద్ మరణం వారి కుటుంబానికే కాకా పత్రిక రంగానికే తీరని లోటన్నారు . పార్టీలతో సంబంధం లేకుండా అందరిని ఎంతో ఆప్యాయంగా పాలకరించే వారని ఏదైనా ఉన్నది ఉన్నట్టు మాట్లాడడం ఆయన నైజమన్నారు. ప్రసాద్ కుటుంబానికి ఎప్పుడు ఏ సహాయం కావలసి వచ్చిన తనవంతు సహాయసహకారాలు అందిస్తానని చెప్పారు . తొలుత ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిముషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు.

టీడీపీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచనల మేరకు సాలపు రామారావు ఆయన వంతు సహాయంగా ప్రసాద్ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా కిరాణా సామానులు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయన్నీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు శ్రీనివాసరావు , విజయ కుమార్, లక్ష్మణరావు ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31 నాటికి నాడు నేడు పనులు పూర్తి చేయాలి

**- జిల్లా సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు మల్లికార్జున రెడ్డి**



చోడవరం : ప్రభుత్వ పాఠశాలలో మనబడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న నాడు - నేడు పనులను వేగవంతం చేస్తూ డిసెంబర్ 31 నాటికల్లా పూర్తిచేయాలని జిల్లా సమగ్ర శిక్ష అదనపు పథక సంచాలకులు మల్లికార్జున రెడ్డి ఆదేశించారు. చోడవరం పట్టణంలోని బాలికోన్నత పాఠశాల, మండల పరిషత్ ఆదర్శ పాఠశాల, మెయిన్ స్కూల్ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లో జరుగుతున్న నాడు నేడు పనులు, ప్రభుత్వం విద్యా శాఖ ద్వారా పంపిణీ చేసిన క్రీడ పరికరాలను పరిశీలించి ధ్రువీకరించారు. అనంతరం పాఠశాలల వారీగా నాడు నేడు పనులు జరిగిన, జరగాల్సిన వాటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ పి అచ్యుతరావు, అసిస్టెంట్ ఇంజనీర్ రామావతారం, సి ఆర్ పి కే వి ఎం నాయుడు, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, అకౌంటెంట్ రవికాంత్, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన విద్యార్థులు ప్రవేశాల ప్రక్రియ పై

## రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

**- ఎబివిపి విభాగ్ ఎస్ఎఫ్డి కన్వీనర్ లొడగల అచ్చిబాబు**



భీమునిపట్నం : నూతన విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత నివ్వాలని, విద్యాసంవత్సరం నష్టపోకుండా ప్రవేశాలు నిర్వహించాలని ఎంసెట్,ఐసెట్, లాసెట్, పీజీ సెట్,ఎడ్ సెట్,తదితర కోర్సుల ప్రవేశాల తేదీలు ప్రకటించాలని ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆనందపురం నుంచి విశాఖ వెళ్ళే హైవే మార్గంలో డా.బి.ఆర్ అంబేద్కర్

విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. దేశంలోని పలు రాష్ట్రాలలో నూతన విద్యార్థులు ప్రవేశాల కోర్సులు రూపకల్పన ఆన్లైన్ తరగతులు కొనసాగింపు జరుగుతున్న సందర్భం లో మన రాష్ట్రంలోని విద్యార్థులు ఆందోళన కు గురవుతున్నారనీ ఎబివిపి విభాగ్ ఎస్ఎఫ్ డి కన్వీనర్ లొడగల అచ్చిబాబు అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన విద్యార్థుల ప్రవేశాల పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని విద్యార్థులను ఆందోళన నుంచి తప్పించాలని చెప్పారు.అన్ని రాష్ట్రాలలోను ఇంజినీరింగ్, ఎంబీఏ,ఫార్మసీ, ఎంసీఏ,మెడికల్,ఇంటర్,డిగ్రీ,పీజీ తదితర వృతి విద్యా కోర్సులు ఆన్లైన్ కౌన్సిలింగ్ తరగతులు ప్రారంభం త్వరగతిన జరుగుతున్నాయనీ,ఇంటర్ ప్రవేశాల విద్యార్థులకు స్పష్టత లేకపోవడం వల్లన కేవలం 30% ప్రవేశాలతో తుది గడువు ముగిసిందనీ .డిగ్రీ పీజీ ప్రవేశాల పై రాష్ట్రంలో ఏ విశ్వవిద్యాలయం స్పష్టమైన ప్రకటనలు చేయకపోవటం 2021 సంవత్సరంలొకి అడుగు పెడుతున్నప్పటకి ప్రభుత్వం తీరు హాస్యస్పదంగా ఉందని అన్నారు.

ఈ ప్రవేశాల పై కోర్సులు కొనసాగింపు పై ఫీజులు విషయమై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని లేని పక్షంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాని తీవ్రతరం చేస్తామని తెలిపారు.

### శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ధనుర్మాసం పూజలు



భీమునిపట్నం : ధనుర్మాసం ప్రారంభమైన సందర్భంగా. బుదవారం కృష్ణా కొలని లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కి వైఎస్ఆర్సీపీ ప్రచార కమిటీ అధ్యక్షుడు మరియు శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పిన్నింటి ఎర్రయ్య రెడ్డి స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.

## 89 జీవో రద్దు చేయాలి

పాడేరు : మండల కేంద్రంలో బుధవారం సిపిఎం నాయకులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 89 బాక్సైట్ జీవోను వ్యతిరికిస్తూ,89 జీవో కాపీని దగ్ధం చేసారు. ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగేరి.సుందరరావు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో బాక్సైట్ ఖనిజం తీయాలని గతంలో తెలుగుదేశం ప్రభుత్వం జీవో నెంబర్ 97 తీసుకు వచ్చిన సంగతి విధితమేనీ అయితే బాక్సైట్ జోలికి రాకుండా రెండు దశాబ్దాల కాలం పాటు సీపీఎం,ప్రజా సంఘులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిన ఫలితంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 97 బాక్సైట్ జీవోను రద్దు చేయవలసి వచ్చిందని గిరిజనులకు ఎట్టిపరిస్థితుల్లో అన్యాయం చేయబోమని వారి అటవీ సంపదను కాపాడతామని చెప్పిన వైఎస్సార్ ప్రభుత్వం కొత్తగా రాస్ అల్ ఖైమా, అంన్ రాక్ కంపెనీకి బాక్సైట్ గనులు తరలించాలని 89 జీవో పేరిట చర్చలు చేపట్టి ఆదివాసుల మనుగడపై దెబ్బకొట్టే ప్రయత్నాలు చేస్తున్న,వైసిపి ప్రభుత్వ నిజ స్వరూపం బయట పడుతుంది. బాక్సైట్ ఖనిజ సంపద పై అలాగే ఆదివాసి ప్రజలపట్ల తెలుగుదేశం పార్టీకి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి తేడా లేదని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చిన తరువాత ఒక మాట చెప్పే పార్టీలకు భవిష్యత్తులో ఆదివాసులు బుద్ధి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని అంటూ ఉత్తరాంధ్ర ప్రజలకు నిరాశ్రయులు చేయాలనుకునే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను ప్రతి ఒక్కరు ఖండించాలని, 89బాక్సైట్ జీవో విషయంలో స్థానిక ఎమ్మెల్యేలు ఎంపీ వారి యొక్క వైఖరి స్పష్టం చేయాలని లేనిపక్షంలో ఆదివాసీ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. మనుగడ కోసం భవిష్యత్తులో జరిగే పోరాటాలకు సీపీఎం, గిరిజన సంఘలతో ప్రతి ఒక్కరు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య,యూ. రాజు,గౌరి నాయుడు,సూరి,కొండబాబు,నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న ఆలయంలో మ్రోగిన నెలగంట

### ధనుర్మాస ఉత్సవములు ప్రారంభం



సింహాచలం : ఆంధ్రుల ఆరాధ్య దైవం ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు సింహాద్రి నాధుని ఆలయంలో నెలగంట మ్రోగింది దీంతో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఉత్సవాలలో భాగంగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పగల్పత్ ఉత్సవాల్లో భాగంగా తిరువీధి ఉత్సవం నిర్వహించారు అప్పన్న ఆలయ రాజగోపురం వద్ద గంట మ్రోగించడం తో ధనుర్మాసం మరియు నెలగంట ప్రారంభం అయింది.

## లక్ష్మీపురంలో ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

- 50 పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు
- ఎదకు ఎదకు దూడ పుట్టేటట్లు చూసుకొని పశు సంపద పెంచుకోవాలి
- గవరవరం పశువైద్యాధికారి టి ప్రశాంత్ కుమార్



చోడవరం : మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆర్ ఏ ఆర్ ఎస్, అనకాపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గవరవరం పశువైద్యాధికారి టి ప్రశాంత్ కుమార్ పాల్గొని 50 పాడి పశువులకు గర్భకోశ చికిత్సను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువులు ఎదకు వచ్చినప్పుడు సకాలంలో గుర్తించి చూడు కట్టించాలని, అలా చేయడం వల్ల పశు సంపద వేగంగా వృద్ధి చెంది ఆర్థికంగా లాభం చేకూరుతుందని అన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ ఏ ఆర్ ఎస్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీ లత, మాజీ సర్పంచ్ ఎస్ అది గణపతి నాయుడు, వైద్య సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్





మద్దిలపాలెం: విశాఖ వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ బుధవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మద్దిల పాలెం నగర పార్టీ కార్యాలయంలో షర్మిల జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షర్మిలమ్మ విశాఖ లో పాదయాత్ర విషయాలు గుర్తుచేశారు. విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నిర్మాత గా తీస్తున్న రౌడీబేబి సినిమా ప్రారంభోత్సవం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ కిషన్ తో రారాకృష్ణయ్య, రాజమండ్రి ఎంపీ భరత్ గారితో ఓయ్ నిన్నే సినిమాలను వంశీకృష్ణ నిర్మాత గా తీసిన విషయాలను సెట్ లో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు. అనంతరం ఎంవీవీ కి శుభాకాంక్షలు తెలిపారు. షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ విశాఖ డిస్ట్రిక్ట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ గా ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మరియు ఎస్క్యూటివ్ పార్టనర్ లక్ష్య బ్యాడ్మింటన్ అకాడమీ పెద్దిశెట్టి ఉషశ్రీ ఎన్నికైన సందర్భంగా విశాఖ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఈరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్, సెక్రెటరీ శ్రీను, డీఏస్పీ చుక్కా శ్రీనివాస్ , ఏసీపీ గోవిందరావు , ప్రభాకర్, ట్రెజరీ సుధాకర్ ,డి ఎస్ డి ఓ సూర్యారావు , మురళి పాల్గొన్నారు. జిల్లాలో షటిల్ బ్యాడ్మింటన్ అభివృద్ధి కి కృషి చేస్తానని, విశాఖలో మంత్రివర్యులు అవంతి శ్రీనివాస్ , ఎంపీ ,ఎమ్మెల్యే ల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## ఘనంగా జేఏసీ ప్రధమ వార్షికోత్సవం



కొయ్యూరు : ఆదివాసి జేఏసి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కొయ్యూరు మండల కేంద్రంలో సురేంద్రపాలెం జంక్షన్లో బుధవారం ఆదివాసి జేఏసీ జెండా ఆవిష్కరించారు. అనంతరం జెండాను ఉద్యోగ సంఘం సీనియర్ నాయకులు దేరి సన్యాసిరావు మాస్టర్ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కులు చట్టాలు కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తూ గిరిజనుల పక్షాన పోరాడుతున్న ఆదివాసి ఉద్యమ నాయకులకు ఆదివాసీ పోరాటం ఉదృతం చేయాలని పిలుపు నిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలు, హక్కులు పాలకులు సక్రమంగా అమలు కాలేదని తెలిపారు. సత్యనారాయణ మాస్టర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి ఏతర వలసలను నిలిపి వేయాలన్నారు. బోగస్ కులదృవీకరణ పత్రాలను అరికట్టాలని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, గత సంవత్సర కాలంగా జేఏసీ ఉద్యమిస్తున్నారని సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు పోతురాజు బాలయ్య, ఫణీంద్రమాస్టర్, అల్లూరి గిరిజన సంక్షేమ సేవా సంఘం అధ్యక్షురాలు వరలక్ష్మి, సూరిబాబు, బూరుగులయ్య, దేవదానం, పిట్టల రాజుకుమారి, కాకర చిన్నారావు, బోయిన అశోక్ లాల్, శ్రీరాములు, ప్రసాద్, ముత్యాలమ్మ, వాణి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## స్వచ్ఛతలోనూ మేటి

ఆరోగ్యవంతమైన మానవ జీవనానికి అవసరమైన సదుపాయాల్లో పరిశుభ్రత ప్రాధాన్యం తక్కువ కాదు. పారిశ్రామిక, ఎలక్ట్రానిక్, మానవ విసర్జిత వ్యర్థాల నిర్వహణ ఎంతో ముఖ్యం. అన్నివిధాలా మెరుగైన రాష్ట్రంగా మార్చాలనుకుంటున్న ప్రభుత్వం పారిశుద్ధ్య నిర్వహణలోనూ తనదైన ప్రత్యేకతను చాటుతున్నది. గతంలో మురుగునీటి శుద్ధి అంటే హైదరాబాద్‌లోనే కనిపించేది. కానీ ఇప్పుడు మున్సిపాలిటీల్లో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారు. హైదరాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీకి దీటుగా మిగతా నగరాల్లో బాధ్యతను ఎంఏయూడీ, సీఅండ్‌ఎండీఏ చేపట్టింది. అందుకు దేశంలోనే తొలిసారిగా 1997లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఫీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎఫ్‌ఎస్టీపీ) ప్రారంభించారు. పలు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలు యుద్ధప్రాతిపదికన పూర్తవుతున్నాయి. బహిరంగ మల విసర్జనరహిత దిశగా రాష్ట్రం అడుగులు వేస్తున్నది.

అనారోగ్యం, శిశు మరణాలు, ఇతర అనారోగ్యాలు రావడానికి బహిరంగ మలవిసర్జన ఒక కారణమై ఉండవచ్చని భావిస్తూ వచ్చాం. దానికి నివారణగా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నది. మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా అన్ని గ్రామాలకు పట్టణాలకు నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా తాగునీరు సరఫరా చేసే సంకల్పం కొనసాగుతున్నది. ఇది పూర్తయితే మరుగుదొడ్ల వాడకం గణనీయంగా పెరుగుతుంది. వినియోగం కోసం సరఫరా చేసిన నీటిలో 70-80 శాతం మురుగునీరు ఉత్పన్నమవుతుంది. మురుగునీటిని శాస్త్రీయంగా శుద్ధి చేయకుంటే అది మరింత ప్రమాదకరమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం దార్శనికతతో అన్ని పట్టణాల్లో మురుగు నిర్వహణ కోసం ఎఫ్‌ఎస్టీపీ, ఎస్టీపీల స్థాపనపై దృష్టిపెట్టింది. మరుగుదొడ్లు నిర్మించడమే కాదు వాటిలో ఉత్పత్తయ్యే వ్యర్థాలను శుద్ధిచేసి నిర్వహించే అంశాన్ని గుర్తించడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఇప్పుడు భారీ సంఖ్యలో పట్టణాలు ఓడీఎఫ్ ౦౦ దిశగా అడుగువేస్తున్నాయి. వరంగల్, సిరిసిల్ల పట్టణాల్లో పైలట్ ప్రాజెక్టు కింద నెలకొల్పిన ఎఫ్‌ఎస్టీపీలు విజయవంతంగా నడుస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 పుర పట్టణాల్లో భౌగోళిక సారూప్యం, ఇతర కార్యనిర్వహణ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఏడు క్లస్టర్ ప్యాకేజీలను ఏర్పాటు చేశారు. ప్రతి క్లస్టర్‌లో 10-11 పురపాలక సంఘాలుంటాయి. సిద్దిపేట, నిర్మల్‌లో ప్లాంట్ల నిర్మాణం చివరి దశలో ఉన్నది. వచ్చే ఏడాది ఫిబ్రవరి లోపు 71 ప్లాంట్లు వాడుకలోకి తేవాలనేది ప్రభుత్వ లక్ష్యం. వెయ్యి మంది జనాభాకు ఒక టాయిలెట్ ఉండటమనేది హక్కుగా పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ నిర్దేశించింది. సమ్మిళిత పట్టణ పారిశుద్ధ్య సాధన దిశలో సురక్షిత, ప్రజావసరాలకు సరిపడా మరుగుదొడ్లను నిర్మించడం ఒక ముందడుగు. ప్రతి పట్టణంలో మొబైల్ టాయిలెట్లను అందుబాటులోకి తేవడం, మహిళల అవసరాలను తీర్చడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి మహిళా మరుగుదొడ్లను ఏర్పాటుచేయడం ప్రభుత్వ కార్యాచరణలో భాగమవుతున్నాయి. పట్టణ మహిళా స్వయం సహాయక సమాఖ్య, ఆసక్తిగల పౌరసమాజ సంస్థలు-ఉదాహరణకు తెలంగాణ వికలాంగుల సమాఖ్య వంటి వాటికి పబ్లిక్ టాయిలెట్ నిర్మా ణం, నిర్వహణ అప్పగించడం ద్వారా కొందరికి జీవనోపాధి కలుగుతున్నది.

ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన 'పట్టణ ప్రగతి' కార్యక్రమంలో పచ్చదనం, పరిశుభ్రత, పౌరసేవలు, వాటికి సాంకేతిక తోడ్పాటు, పారిశుద్ధ్యం, మంచినీటి పరఫరా, వ్యర్థాల నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక చర్యలను నిర్దేశించింది. సమగ్రాభివృద్ధి కార్యక్రమాల అజెండా ఇది. అన్ని పట్టణాల్లో వైకుంఠధామాలు ఉండాలని, ప్రస్తుతం ఉన్న శ్మశానవాటికలను వైకుంఠధామాలుగా మార్చాలని నిర్ణయించారు. పురపాలక సంస్థలు తమ సాధారణ బడ్జెట్‌లో కచ్చితంగా 10 శాతం నిధులను పచ్చదనం కోసం కేటాయించాల్సి ఉంటుంది. దేశంలో పట్టణాభివృద్ధికి ఈ స్థాయిలో సమీకృత చర్యలు, కార్యక్రమాలు చేపట్టిన అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి.

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కొత్త చట్టం తేవడం, నెలనెలా జీతాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవడం సంతోషకరం. అలాగే పారిశుద్ధ్య నిర్వహణలో గుణాత్మక మార్పులకు ప్రథమ సారథులైన లక్షకు పైగా ఉన్న స్వచ్ఛ కార్మికుల స్థితిగతుల మెరుగుదలకు చర్యలు చేపట్టాల్సి ఉన్నది. వారికి ఉద్యోగ భద్రత, సామాజిక గౌరవం లభించాలి.

# ఇండియాలోనే సత్తా వున్నా సీఎం
# జగన్ మోహన్‌రెడ్డి

**- ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను గుర్తించండి**

**- పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**



విశాఖ సిటీ : ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో, నియోజకవర్గ సమస్యలపై అవగాహన కలిగి ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇండియాలోనే సత్తావున్నా సీఎంగా గుర్తింపు పొందారని విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజేశారు. బుధవారం అశోక్ నగర్, అసిల్ మెట్ట, ఎమ్మెల్యే కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ స్టేట్ కమిటీ, జిల్లా కమిటీ, వార్డ్ ప్రెసిడెంట్స్, కార్పొరేటర్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సౌత్ సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ గడిచిన నెలలో సీఎం జగన్ వద్దకు వెళ్లి నియోజకవర్గంలో సమస్యలను తీర్చేందుకు వినతిపత్రాన్ని అందించిన కొద్దీ రోజుల్లోనే ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి కోసం రూ.100కోట్లు, దేవాలయాల అభివృద్ధి కొరకు రూ.6.84కోట్లు జీవీఎంసీ పనులు రూ.6.00కోట్లు తక్షణమే మంజూరు చేసి ఇండియా లో సత్తా ఉన్న సీఎం జగన్ అని వాసుపల్లి కొనియాడారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఏ పీ ఈ పీ డి సీ ఎల్ యూజీడీ కేబులింగ్ వర్క్స్ జరుగుతుండగా చాలా డెబ్రిస్, ట్రాఫిక్ వల్ల ఏక్సిడెంట్స్ వంటి సమస్యలు వస్తున్న కారణంగా నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను అక్కడ ప్రజలు ద్వారా వ్రాత పూర్వకంగా ఎమ్మెల్యే ఆఫీస్ కి సంప్రదించిన యెడల వెంటనే సమస్య పరిష్కారానికి అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి తక్షణ పరిష్కారం దొరుకుతుందని ప్రజల సమస్యలను సచివాలయానికి వెళ్లి దగ్గరుండి పరిష్కారం దిశగా పనిచేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేసారు.

మహిళా నాయకులకు కి గౌరవం దక్కేలా మెలగాలని కోరారు.

నియోజకవర్గంలో ఒక చైర్మన్ 5గురు బీసీ డైరెక్టర్లు కు విజయవాడలో నేడు జరగ బోయే ప్రమాణ స్వీకారమహోత్సవానికి వెళ్తుండగా వారికి అల్ ది బెస్ట్ హ్యాపీ జర్నీ అని నియోజకవర్గం తరుపున తెలియజేశారు.

## సమస్య చెప్పిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధీప్‌రాజ్

**అన్నంరెడ్డికి పైలాకు కృతజ్ఞతలు తెలిపిన బొంది**



పరవాడ : ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులువైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సర్వశిక్షా అభియాన్ పథకంలో భాగంగాబుధవారము ముత్యాలమ్మపాలెం పంచాయతీ లో జాలారిపేటగ్రామములో గల ఎమ్ పిపి పాఠశాల శిథిలావస్తు కు రావడం వలన స్కూల్ ప్రధానోపాధ్యాయులు వారు పెందుర్తి నియోజక వర్గ శాసన సభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ కి మరియు పైల శ్రీనివాసరావు(రాష్ట్ర సిఇసి సభ్యులు) సభ్యులు గారికి,అలాగే అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళగానే వెంటనే నియోజక వర్గ శాసనసభ్యులు చెప్పిన వెంటనే స్పందించి పిల్లలు చదువుకునే స్కూల్ లో పిల్లలకు ఎటువంటి ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని భావించి ప్రస్తుతం శిథిలావస్తు గా ఉన్న భవనాన్ని తొలగించి వెంటనే కొత్త భవనం నిర్మించాలని,దాని నిర్మాణం కొరకు ప్రభుత్వం నుండి 11 లక్షలు రూపాయిలు మంజూరు చేసినారు.సమస్య చెప్పిన వెంటనే స్పందించి సమస్యపరిష్కారానికి నిదులు మంజూరు చేసిన ఎమ్మెల్యే అదీప్ రాజ్ కు వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసు రావుకు వైసిపి మండలపార్టీ ఉపాధ్యక్షులు బొంది అచ్చిబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమానికి బొంది అచ్చిబాబు(వైస్సార్సీపీ పరవాడ మండల ఉపాధ్యక్షులు) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,టీచర్స్,స్కూల్ కమీటీ సభ్యులు,ఎమ్ పిటిసి అభ్యర్థి అర్జిల్లి దేవి మరియురవి, సూరాడ చిన మసేను, సూరాడ మసేను(స్పీడ్),అర్జిల్లి మసేను,సూరాడ మసేను,మైలపల్లి మసేనమ్మ,తిక్కాడ సత్యనారాయణ,సూరాడ తాతారావు, మూస కొండబాబు,అర్జిల్లి నూకరాజు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్టివలస జూట్ మిల్ సమస్యలు పై
# పిఎఫ్ అధికారులతో సమావేశం

భీమునిపట్నం: చిట్టివలస జూట్ కార్మికుల సమస్యలపై పి.ఎఫ్అధికారులతో చిట్టివలస జూట్ కార్మికుల సమస్యలపై అధ్యక్షుడు జె. వి కైలాష్ రెడ్డి అధ్యక్షత న స్థానిక జూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం కార్యాలయంలో పి ఎఫ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా పిఎఫ్ అధికారి కె.రామకృష్ణ మారుపేర్లు సమస్య గురించి గజిటెడ్ నోటిఫికేషన్ ద్వారా చేయడమైతే ఢిల్లీ లెవెల్ లో చేస్తే సరిపోతుందనీ చెప్పారు. ఆధార్ కార్డులో తేడా ఉన్న వారికి 3 సంవత్సరం లు డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందనీ ,పెన్షన్ లు విషయం గురించి కొందరికి ఎక్కువ, మరికొందరికి తక్కువ వచ్చిందనీ అనుకుంటే 2.పి.పి ఒ నంబర్ ను పట్టుకుని ఆఫీస్ కు రావాలనీ తెలిపారు. బ్రేకప్ సర్వీసులు గురించి పిఎఫ్ సొమ్ము బదిలీ కార్మికుల సమస్యల గురించి ఏమైనా సమస్యలు ఉంటే విశాఖపట్నం పిఎఫ్ ఆఫీస్ కు రావాలనీ ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ ఆదినారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి, ఎఐటియుసి జనరల్ సెక్రటరీ కొండపు ఈశ్వర్రావు, వైస్ ప్రెసిడెంట్, టిఎన్ టియుసి సి.హెచ్ అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో గాయపడిన బాధితరాలిని పరామర్శించిన శిల్లా కరుణాకర్‌రెడ్డి



భీమునిపట్నం : జీ వి ఎం సి. భీమిలి జోన్2వ వార్డు వలంద పేట లో ఎరుసు నారాయణమ్మ అనే మహిళ ఇంట్లో వంట పని చేస్తుండగా అగ్ని బట్టలను అంటుకొని పాక్షికంగా గాయపడింది. వెంటనే స్థానికులు దగ్గిరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. శిల్లా కరుణాకర్ రెడ్డి మరియు 2వ వార్డు నాయకులు భాధితరాలను పరామర్శించి..వారికి కావలసిన నిత్యావసర సరుకుల అందజేశారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు చిల్ల సూర్యనారాయణ, సరాగడ నాగి రెడ్డి ,కోశానా శ్రీనివాస్ రెడ్డి , కిల్లాడ నాని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య విశాఖ పట్టణం శాఖ అధ్యక్షుడు పి.వి.ఎస్ చంద్రరావు ఆధ్వర్యంలో సమావేశం

భీమునిపట్నం : స్థానిక పండిట్ నెహ్రూ జివిఎంసి ఉన్నత పాఠ శాల నందు భోజన విరామ సమయంలో ఎ.పి పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య విశాఖ పట్టణం శాఖ అధ్యక్షుడు పి.వి.ఎస్ చంద్రరావు ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలలు అన్నింటికీ ఒక ప్రత్యేక మున్సిపల్ విద్యాశాఖ ఏర్పాటు చేయాలని,మున్సిపల్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించాలనీ,వివిధ జిల్లాలలో ఇప్పటికే మంజూరు చేయబడిన డిప్యూటీ ఇఒ పోస్టులకు తక్షణమే పదోన్నతి కల్పించాలని,ఎల్.ఎఫ్.ఐ,హెచ్.ఎం లను,స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు వారి అర్హతను బట్టి ఉన్నత పాఠశాలల హెచ్. ఎం పోస్టులకు పదోన్నతులు కల్పించాలని, డిఎంఎ, ఆర్డిఎంఎ ఆఫీస్ లోను అర్హతను బట్టి మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని,మున్సిపల్ కార్పోరేషన్ యాక్ట్ ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలన్నింటిని (జడ్ పి/ఎం పి) మున్సిపాలిటీలో విలీనం చేయాలనీ,మున్సిపల్ ఉపాధ్యాయుల వేతనాలు 010 జీతాల పద్దు కింద జరుగుతున్నందున వారందరికీ జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రధానో పాధ్యాయులుకు డిడిఓ ఫవర్స్ ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మున్సిపల్ స్టేడియంలలో కోర్సు డైరెక్టర్స్ గా మున్సిపల్ పిడిలకు అవకాశం కల్పించాలని, మున్సిపల్ ఉన్నత పాఠశాలలన్నింటికీ పిఇటి పోస్టులు మంజూరు చేయాలని,పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా ప్రతీక మున్సిపల్ పాఠశాలలకు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని,కంప్యూటర్ సౌకర్యం లేని మున్సిపల్ పాఠశాలలకు కంప్యూటర్ ఆపరేటర్ ను నియమించాలనీ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే న్యాయ మైన నిరసన పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలోఎపి ఎంటిఎఫ్ భీమిలి అర్బన్ శాఖ అధ్యక్షులు జి.దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సి.హెచ్ అమర్ నాథ్, వైస్ ప్రెసిడెంట్ వై.వి రవికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ వై. ప్రతాప్ సింగ్,మహిళా అధ్యక్షురాలు పి. దుర్గాదేవి, ప్రధాన కార్యదర్శి కె.లీలామణి,జాయింట్ సెక్రటరీ సి.హెచ్ లావణ్య,మీడియా అడ్వైజర్ వై.వెంకటేష్,అసోసియేట్ ప్రెసిడెంట్ పి.కిరణ్, పి.శ్రీనివాసరావు,పి.సత్యనారాయణ, ఎ.శారద, ఎం.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి కల్పన



గాజువాక : గాజువాక బీ.జే.పి ఆధ్వర్యంలో 50 మంది మహిళలకు బొమ్మల తయారీ కంపెనీ లో ఉద్యోగ అవకాశం కల్పించారు. గాజువాక నియోజక వర్గ కో-కన్వీనర్ గూటూరు.శంకరరావు పల్స్ ప్లస్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆటోనగర్, వడ్లపూడి లో గల కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి ఉపాధి కల్పించి, వారిని బుధవారం నిరుద్యోగ మహిళలను కంపినీలో చేర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ కరణం రెడ్డి నరసింహారావు పాల్గొని మహిళలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పరిస్థితులలో పిల్లల భవిష్యత్ కోసం ప్రతి ఇంటిలో బార్య, భర్తలు ఉద్యోగం చేయవలసిన పరిస్థితి ఉందని, మహిళలు ఉదయాన్నే లేచి, పిల్లలను తయారుచేసి స్కూల్ కి పంపించి, భర్తలకు పిల్లలకు వంట చేసి అనంతరం వాల్లు కూడా ఉద్యోగం చేస్తూ ఎంతో కష్టపడుతున్న ప్రతి సోదరీమణికి ధన్యవాదాలు తెలిపారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండి , పురుషుల కంటే మహిళలలే బాగా రానిస్తున్నారని కొనియాడారు. దేశ ప్రదాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఆత్మనిర్భర్ భారత్ ఉద్దీపన ప్యాకేజీ ద్వారా ఇటువంటి చిన్న, మధ్యతరగతి పరిశ్రమలు కరోనా సమయంలో కూడా అన్ని జాగ్రత్తలు తీసుకొని ప్రారంబించడం శుభపరిణామన్నారు. దేశ ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని అన్నారు. వృత్తే దైవంగా నమ్మి కష్టపడి అటు కంపెనీ వారు మీరు ప్రమోషన్లు,బోనస్ లు సంపాదించి, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాక్షించారు. చొరవతీసుకొని కంపెనీ వారితో మాట్లాడి 50మంది మహిళలకు ఉద్యోగ అవకాశం కల్పించినందుకు గూటూరు శంకర రావు కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్టీ బాస్కర్, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ కార్మికుల ఇన్సెంటివ్ సమస్య పరిష్కారించాలి



గాజువాక: స్టీల్ కార్మికుల ఇన్సెంటివ్ సమస్య పరిష్కారించాలి అని గుర్తింపు యూనియన్ అధ్యక్షులు జె. అయోధ్య రామ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇన్సెంటివ్ సమస్య పరిష్కారం కోరుతూ బుధవారం స్టీల్ గుర్తింపు యూనియన్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ లోని ఈ డి (వర్క్స్) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం స్టీల్ ఈ డి (వర్క్స్) విద్యాసాగర్ కి, ఇ డి హెచ్ ఆర్ బాలాజీ కి సమస్య పరిష్కారించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జె. అయోధ్య రామ్ మాట్లాడుతూ.. కరోనా ఉన్నప్పటికీ కార్మికులు నిబద్ధతో ప్లాంట్ ఉత్పత్తి ఉత్పాదకతలకు విఘాతం కలగకుండా పనిచేస్తున్నరని ఆయన అన్నారు. గడిచిన మూడు మాసాలగా ఉత్పత్తి పెరిగిందని ఆయన వివరించారు. అదే సమయంలో కార్మికులను ప్రోత్సహించి ఉత్పత్తిలను అధికం చేసుకునే అవకాశం ఉండి కూడా అందుకు భిన్నమైన వైఖరితో యాజమాన్యం వ్యవహారించడం అత్యంత దుర్మార్గం అని ఆయన అన్నారు. కనుక ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి తక్షణమే ఇన్సెంటివ్ సమస్య పరిష్కారించాలి, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలతో ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు. స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి వై. టి.దాస్ మాట్లాడుతూ.. స్టీల్ యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి వరకూ వేతన చర్చలు జరపలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇదేవిధంగా ప్లాంట్ లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని ఆయన అన్నారు. ఇదే పరిస్థితిని కొనసాగిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్, బాలాజీ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. విశ్వసించని యూనియన్ ప్రతినిధులు శనివారం లోపు యాజమాన్యం తన నిర్ణయాన్ని ప్రకటించాలి, లేనిపక్షంలో ఆందోళనలతో ప్రతిఘటిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో స్టీల్ గుర్తింపు యూనియన్ నాయకులు గణపతి రెడ్డి, బొడ్డు పైడిరాజు, డి. వి రమణారెడ్డి, డి. సురేష్ బాబు, జి. ఆర్. కె. నాయుడు,టి. జగదీష్, దొమ్మేటి అప్పా రావు, యు.రామస్వామి, గంగాధర్, టి.వి.కె.రాజు, యు.వెంకటేశ్వర్లు, వి. ప్రసాద్ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**PASSPORT MISSING**

GARIKINA DHANA RAJU S/O NOOKA RAJU, D.No:20-99-63, RELLI STREET, GABBARTHOTA,Visakhapatnam. I had lost my Passport Bearing No: M9523981,While Travelling at Punjab Hotel Junction and could not trace.If found Contact me

## స్వచ్ఛ సర్వేక్షన్‌కు సహకరించాలి

పారిశుద్ధ్య కార్మికులకు వైద్యపరీక్షలు

కాకినాడ : సామాజిక బాధ్యతలో భాగంగా మనమంతా నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ కోసం తోడ్పాటునందించాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు. బుధవారం స్థానిక 41డివిజన్ అరుణ హాస్పిటల్ వద్ద నిర్వహించిన పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నగరంలోని ప్రతి మనిషి పారిశుద్ధ్యం విషయంలో తగు శ్రద్ధ వహించి, తద్వారా సమాజానికి తోడ్పాటు నందించాలని హితవు పలికారు.పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు.

పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.నెలకొకసారి వారికి వైద్య పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. 41వ వార్డు కార్పొరేటర్ తీసుకున్న చర్యలు,శ్రద్ధ కార్పొరేటర్లు తీసుకోవాలని సూచించారు.

## ఎల్‌అర్‌యస్ పై అవగాహన సదస్సు





పరవాడ : పరవాడ ఎమ్ పిడిఒ హేమసుందర్ రావు అద్వర్యంలో బుధవారము ఎల్ అర్ యస్ పై (లే అవుటుప్లాట్లు ,మరియు లేఅవుటులు క్రమ బద్ధీకరణ సదస్సు)ను ఎంపిడిఒ కార్యలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్ పిడిఒ హేమసుందర్ మాట్లాడుతూ సదరుస్కీము30ు12ు 2020వరుకు మాత్రమే గడువుకలదు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగము చేసుకోవాలనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో వికెపిసిపిఐర్ ,టౌన్ ప్లానింగ్ అపీసుర్, వార్డుప్లానింగ్ కార్యదర్శి మరియు మండలములో గల పంచాయితీ కార్యదర్శిలు తథితర్లు పాల్గోన్నారు.

## ఘనంగా వ్యవసాయ శాఖ మంత్రి కురసాలకన్నబాబు జన్మదిన వేడుకలు



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న అన్నవరం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కురసాల. కన్నబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంత్రి కన్నబాబు నేడు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలలోను, వ్యవసాయ మౌలిక సదుపాయాలను రైతులకు అందించే దిశగా అలాగే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిపించే అనేక విషయాలను వారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో చర్చించి పేద,బడుగు, బల హీన వర్గాల అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ శెట్టిబత్తుల.కుమార్ రాజా, కొండపల్లి. అప్పారావు, దడాల. సతీష్,దారా.వెంకటరమణ, బి.ఎస్.వి.ప్రసాద్, కాకరపల్లి. శ్రీనివాస్, చోడవరపు. సూర్య,కొండి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఐసీఐ డైరెక్ట్ నియోను ఆవిష్కరించిన ఐసీఐసీఐ డైరెక్ట్

విశాఖపట్నం : వినియోగదారులకు అందుబాటు లో ఐసీఐసీఐ డైరెక్టర్ నియోను ఆవిష్కరించినట్లు ఐసీఐసీఐ సెక్యూరిటీస్ సీఈవో విజయ చందో ఒక ప్రకటనలో తెలిపారు. జీరో బ్రోకరేజ్ ప్రణాళిక ఐసీఐసీఐ డైరెక్ట్ నియోను ఏంతో ప్రాముఖ్యత కల్గి ఉందని, ఐదు మిలియన్ వినియోగదారులతో భారతదేశంలో అతిపెద్ద సంస్థలలో ఒకటిగా వెలుగొంతుతుందని , జీరో బ్రోకరేజ్ పథకం ఐసీఐసీఐ డైరెక్ట్ నియోను ఆవిష్కరించిందన్నారు. లక్ష్యంగా చేసుకున్న ఈ వినూత్నమైనపథకం, అన్ని ఫ్యూచర్స్ ట్రేడ్స్ తో జీరో బ్రోకరజీతో అపరిమిత ట్రేడింగ్ జరుపుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. ప్లాన్కు అనుగుణంగా వినియోగదారులు స్టాక్స్ ను విక్రయించిన 30 నిమిషాలలోనే నగదును పొదవచ్చున్నారు.

## నేడు అవంతీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల లో హెచ్ సి ఎల్ పూల్ క్యాంపస్ డ్రైవ్

భీమునిపట్నం : తగరపు వలస లో ఉన్న అవంతీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల లో నేడు హెచ్ సి ఎల్ పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎన్.వి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు 2017,2018,2019, మరియు 2020 లో ఉతిర్ణత సాధించిన ఇంజినీరింగ్ సి ఎస్ సి, ఇ సి ఇ,ఇ ఇఇ, ఇఐ ఇ, ఐ టి, మరియు బి ఎస్ సి కంప్యూటర్స్ ,బి.సి .ఎ,ఎం సిఎ, ఎం ఎస్ సి కంప్యూటర్స్, విద్యార్థులు అర్హు లని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎన్.వి. గణేష్,అన్నారు.అదే విధంగా ప్రతీ విద్యార్థి ఇంటర్ లో గాని డిప్లొమో లో గానీ 65 శాతం, బీటెక్, ఎంఎస్సి, ఎంసిఏ ల లో 70 శాతం పొందిన వారు అర్హులు ఎవరైతే రాత పరీక్షలో ఉత్తీర్ణ లవు తారో వారికి ఈనెల 18న ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## బాక్సైట్ జీఓ 89ను రద్దు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో



అనంతగిరి : అనంతగిరి మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బాక్సైట్ జి. ఓ 89 రద్దు చేయాలని కోరుతూ అనంతగిరి మండల కేంద్రంలో రాస్తారోకో చేయడం జరిగింది. ఈసందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దీసరి గంగరాజు మండల కార్యదర్శి కిల్లో. మోస్య మాట్లాడుతూ ఇటీవల బాక్సైట్ జీ ఓ 97 రద్దు చేశాము అని చెబుతూనే మరోపక్క 5 మంది సినీయార్ అధికారులతో అన్ రాక్ కంపెనీకి ముడిసరు సరుకు సరాపర నిమిత్తం జీఓ ఎంఎస్ నెం.80 తీసుకువచ్చారు బాక్సైట్ ముడిసరకు సిఎం జగన్మోహన్ రెడ్డి గారు ఎక్కడినుంచి తీసుకువస్తారో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో...

సిపిఎం నాయకులు జన్ని. సుబ్బారావు మరియు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టకాలంలో గ్యాస్ భారమా..

### పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి

### సీపీఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన



విశాఖపట్నం : దేశం యావత్తూ కరోనా మహమ్మారి వలయంలో చిక్కుకోని ప్రజలు ఆదాయాలు కోల్పోయి కుటుంబ పోషణ బారమై అష్ట కష్టాలు పడుతున్న తరుణంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడం అన్యాయం అని సీపీఐ నగర కార్యదర్శి ఎమ్ పైడిరాజు ఆరోపించారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ గురజాడ అప్పారావు విగ్రహం వద్ద గ్యాస్ బండలను నెత్తిన పెట్టుకొని వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ తమ ప్రభుత్వం సామాన్యుల పక్షం అంటూ ప్రచారం చేసుకుంటూ ఆ సామాన్యుల నడ్డివిరిచే విదంగా నేడు గ్యాస్ ధరలను పెంచిందని విమర్శించారు. సామాన్య ప్రజలకు ఆదాయం లక్షలాది కుటుంబాలు రోడున్న పడ్డాయని, ఇలాంటి వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇలా రేట్లు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోనే వరకు సీపీఐ దశలవారీగా పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి ఎస్ కె రెహమాన్,కార్యవర్గ సభ్యులు వామనమూర్తి,చంద్రశేఖర్, నాయకులు ఫణీంద్ర, మన్మధరావు, గోవింద్,దేవుడమ్మ, లక్ష్మణరావు, శివప్రసాద్, కాసులరెడ్డి, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న బహిరంగ వేలం

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, జోన్-3, విశాఖపట్నం, ఈ దిగువ తెలిపిన వివిధ వాణిజ్య సముదాయము నందుగల షాప్ రూములకు తేది.21-12-2020న ఉదయం 11.00 గంటల నుండి జోన్-3 కార్యాలయములోని 4వ అంతస్థులోని మీటింగు హాలు నందు ఉదయము బహిరంగ వేలం నిర్వహించబడునని తెలియజేయడమైనది. ఆశక్తి ఉన్నవారు బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనదని మూడవ జోనల్ కమిషనర్ ఫణిరాం ఒక ప్రకటనలో తెలిపారు.

షాపు రూములు:

1) టి.ఎస్.ఆర్. వాణిజ్య సముదాయము(మొదటి అంతస్తు) :- 4,5,6,7,10,11,12(%లు),14,16(ఔ వీ),17,18

2) టి.ఎస్.ఆర్. వాణిజ్య సముదాయము(కింది అంతస్తు) :- 1(SC)

3)జగదంబ వాణిజ్య సముదాయము:- 1,2,3,4, 5,6,7,13(ST), 14

4) పద్మనగర్ వాణిజ్య సముదాయము :- 8(SC)

5) సూర్యభాగ్ వాణిజ్య సముదాయము :- 9

పూర్తి వివరముల గూర్చి కార్యాలయపు పని వేళలో ఉదయం 10.00గంటల నుండిసాయంత్రం 05.00 గంటల లోపు పర్యవేక్షకుని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

## టీడీపీ 6వ వార్డు అధ్యక్షుడుగా దాసరి శ్రీనివాస్



మధురవాడ : మహా విశాఖ టీడీపీ 6వ వార్డ్ అధ్యక్షుడుగా దాసరి శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పీఎంపాలెం లోని దాసరి శ్రీనివాస్ ఇంటి వద్ద జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎన్నికల ప్రక్రియలో వార్డ్ అధ్యక్షుని ఎన్నికొన్నారు. ఉపాధ్యక్షుడు గొల్లంగి ఆనందబాబు ప్రతిపాదించగా నాయకులూ, కార్యకర్తలు సమర్ధించడంతో తేదేపా ఆరో వార్డు అధ్యక్షునిగా దాసరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. టీడీపీ భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి సబ్బం హరి ఆదేశాలమేరకు కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్ ను అలాగే కార్యదర్శిగా పోలిశెట్టి నాగేశ్వరావు నియమించారు ఈ కార్యక్రమంలో నేతలతో పాటు పోతిన ఎల్లం నాయుడు, లోడ గల జానకిరామ్, రామకృష్ణ , బలరాం, గిరి, సర్వదేవుళ్ల,శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అఖిల భారత చేనేత ప్రదర్శన ప్రారంభం



మధురవాడ : మహా విశాఖ ఆంధ్రప్రదేశ్ కళలు,హస్తకళలు మరియు సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో చేనేత వస్త్ర కళాకారులు తమ ఉత్పత్తులను మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగా అమ్ముకొనుటకు, మన రాష్ట్రము యొక్క సంస్కృతిని ప్రజలలో ప్రాచుర్యం కల్పించుటకు ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సొసైటీవారు బుధవారం అఖిలభారత చేనేత వస్త్ర ప్రదర్శనను మధురవాడ శిల్పారామంలో ఏర్పాటుచేశారు. కార్యక్రమాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వార ప్రారంభించారు. మధురవాడ శిల్పారామంలో జరిగిన కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ఏ.డి. నిరంజన్, హెచ్.పి.ఓ పార్ధసారధి, శిల్పారామం ఏ.ఓ. విశ్వనాధ రెడ్డి, ఏ.ఈ. గోపాలకృష్ణ తదితర అధికారులు పాల్గొని చేనేత వస్త్ర కళాకారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. ప్రముఖులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ప్రాచీన కళలు, హస్తకళలను ప్రోత్సహించి వాటిని ప్రజలలోకి తీసుకెళ్లి వాటి యొక్క ప్రాముఖ్యతను తెలియజేయటం, హస్తకళల యొక్క ఉత్పత్తుల ప్రాచుర్యము కొరకు ఎగ్జిబిషన్లు, మేళాలు నిర్వహించి హస్తకళా ఉత్పత్తులకు సహకరించడం జరుగుతుందని, వాటిని నేరుగా ప్రజలకు అమ్ముటకు తగు ఏర్పాట్లు చేయటం ద్వార దళారి వ్యవస్థను అరికట్టుట, వారి ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని, కనుమరుగవుతున్న కళలను శిల్పారామంలో ప్రదర్శించి వాటికి తగు ఆదరణ కల్పించడం, మన ప్రాచీన సంప్రదాయాలు, కళలు మొదలగు వాటిని మన తరువాత తరాలవారికి అంతరించిపోతున్న మన ప్రాచీన కళలను వెలుగులోనికి తీసుకురావటం, కళలను ప్రోత్సహించి వారికి జీవనోపాధి కల్పించడం హ్యాండ్లూమ్ ఎ.డి.నిరంజన్ మాట్లాడుతూ తెలియజేసారు.నిరంతరం మారుతున్న ప్రజల మనోభావాలకు అనగుణంగా ప్రస్తుతమున్న పోటీ ప్రపంచానికి ధీటుగా శిల్పారామాలను అభివృద్ధిపథంలో నడువుటకు, మార్పులు చేర్పులు చేయుటకు అనుభవంతులైన కళాకారులను, నిర్వాహకులను స్వాగతిస్తు న్నామని, శిల్పారామల అభివృద్ధికై పేరు గాంచిన సంస్థలు, వాస్తు శిల్పులు, సలహా దారుల సహకారంతో ప్రస్తుతం ఉన్న శిల్పా రామాలను అభివృద్ధి పరచుటకు బృహత్ ప్రణాళికలు రచించి వాటిని స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దుటకు కృషి జరుగుతుందని, ఇతర సంస్థలకు ధీటుగా ప్రజల మనోభావాలకు అనుకూలంగా వాటిని నిర్మానించడం జరుగుతుందని హెచ్.పి.ఓ పార్థసారధి తెలిపారు. కోవిడ్ వైరస్ కారణంగా తీవ్రమైన ఇబ్బందులలో జీవనోపాధి కోల్పోయినటువంటి చేనేత వస్త్ర కళాకారులకు తమ ఉత్పత్తులను అమ్ముకొనుటకు వేదిక కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా వుందని, భారత ప్రభుత్వ డెవలప్మెంట్ కమీషనర్, హ్యాండ్లూమ్స్ కొత్తఢిల్లీ వారి సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సొసైటీవారు అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహించడం వారికి ఆసరాగా నిలుస్తుందని, అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన కాలంలో కోవిడ్ వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రభుత్వము ఆదేశించిన విధముగా మాస్క్ ధరించి, శానిటైజర్ తో చేతులు శుభ్రము చేసుకొనుట, భౌతిక దూరం పాటించుట మొదలగు నిబంధనలన్ని తప్పనిసరిగా పాటించుటకై శిల్పారామం సొసైటీ వారు తగు చర్యలు తీసుకున్నారని మధురవాడ శిల్పారామంల ఏ.ఓ. టి.విశ్వనాథ రెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిళ్లా సుజాత,పిళ్లా సత్యనారాయణ, వైఎస్సార్సీపి 6,7 వార్డు అధ్యక్షులు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, 5వ వార్డు మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, 5,7 వార్డుల కార్పొరేటర్ అభ్యర్థులు పోతిన సంధ్యా లావణ్య, పోతిన లక్ష్మి పరమేశ్వరి, ఈ.ఎన్.ఎస్. చంద్రరావు, మొజ్జాడ రమణమూర్తి, గుంటుబోయిన సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలు తీర్చాలి



అనంతగిరి : అనంతగిరి మండలం వాలసి పంచాయతీ నిమ్మలపాడు గ్రామంలో తాగునీటి సమస్యలు తీర్చాలని గ్రామ ప్రజలు అధికారులకు వేడుకుంటున్నారు అధివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు. సీదారి సుబ్లాన్ మాట్లాడుతూ తాగునీటి కోసం అధికారులు చుట్టు అనేకమార్లు అనేకసార్లు తిరిగిన స్పందన లేదు అని. నిమ్మలపాడు క్వారీకి వ్యతిరేకంగా మాట్లాడం వల్ల తాగునీరు కరెంటు సీసీ రోడ్డు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సమస్యలు ఉన్నాయి.

గ్రామ వలంటీర్ ని సంప్రదింపులు చేస్తే నా చేతిలో ఎమ్ లేదని క్వారీ కోసం మీరు మర్చిపోతే అధికారులు మీ సమస్యలు తిరుస్తారు అని చెబుతున్నారు క్వారీకి మా గ్రామసమస్యలకి సంబంధం ఏంటి అని ఇంకోపేరు తెలుపని సభ్యుడు వాపోయారు.

ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామంలో ఉన్న సమస్యలను విచారణ జరిపి పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

## పాడేరు లో ఘనంగా ఆదివాసి (జెఏసి) ఆవిర్భావ దినోత్సవం



పాడేరు : పాడేరు లో ఈరోజు ఆదివాసి జెఏసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం డిసెంబర్ 16 2019 వ తేదీన, ఆదివాసీ చట్టాలు హక్కుల పరిరక్షణకు ఏర్పడిన, ఆదివాసి జేఏసి ఈరోజుకి సంవత్సరం పూర్తి చేసుకుందని, వరున్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా పలసి కృష్ణారావు, గంగరాజు మాస్టారు, జంపరంగి ప్రసాద్. మాస్టర్లు ఆదివాసి జేఏసి జెండాను గిరిజన ఉద్యోగుల భవనం వద్ద మరియు అంబేద్కర్ సర్కిల్ వద్ద జెండా ఆవిష్కరించడం ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర మాట్లాడుతూ: తమ హక్కులను, చట్టాలను కాపాడుకోవడం కోసం ఆదివాసీ ప్రాంతం ప్రజలతో కలిసి, ఆదివాసి ప్రాంతం అంతా ఉద్యమ సెగ ప్రతి ఊరు వాడవాడలా జరిగిందని నేటి వరకు తమ హక్కులు కాపాడుకో ,కోసం రాజి లేని పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఆదివాసీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 పటిష్టంగా అమలు చేయాలని, మా ప్రాంతంలో మాకు వందకు వంద శాతం ఉద్యోగాలు ఇవ్వాలని, 1 బై 70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, ఆదివాసేతర అక్రమ నిర్మాణాలు వెంటనే కూల్చాలని, ఆదివాసే తరులకు అన్నిరకాల గుర్తింపు కార్డులు రద్దు చేయాలని. ఆదివాసి ప్రాంతంలో అనేక ఉద్యమాలు జరిగిందని నేటి వరకు జరుగుతుందని ఆదివాసులు పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరించటం చాలా విడ్డూరంగా ఉందని, మరోపక్క ఆదివాసి ప్రాంతంలో బాక్సైట్ జీవో 97 రద్దు చేశామని, ఇప్పుడు మరో కొత్త జీవో తీసుకువచ్చి ఆదివాసి లో గందరగోళం సృష్టిస్తున్నారని, ఆదివాసి ప్రాంతంలోకి పిడికెడు మట్టి తీసుకువెళ్లినా. ఆదివాసులు గా మేము చూస్తూ ఊరుకోమని, ప్రభుత్వం తక్షణమే బాక్సైట్ ఆలోచనను విరమించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఢిల్లీ ఆదివాసీ జర్నలిస్ట్ ఆకాష్, ఢిల్లీ ఆదివాసి అడ్వకేట్ వివేక్ పాల్గొనడం జరిగింది.

## నడకమార్గాన్ని ఆక్రమించి ట్రాఫిక్ కు విఘాతం కలిగిస్తే సహించేది లేదు



గాజువాక : నడకమార్గాన్ని ఆక్రమించి ట్రాఫిక్ కు విఘాతం కలిగిస్తే సహించేది లేదని స్టీల్ప్లాంట్ పోలీస్టేషన్ ఎస్ ఐ ఏ. ఆర్. కొండ హెచ్చరించారు. బుధవారం స్టీల్ప్లాంట్ పోలీస్టేషన్ పరిధి కూర్మన్నపాలెం ముస్తాప్ కూడలి వద్ద తోపుడు బండ్లుతో వ్యాపారం చేస్తున్నవారికి,రహదారిపై వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కొండ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా 'కోటి తులసి పూజ' కార్యక్రమం

### - కోటి తలసి పూజలో పాల్గొన్న శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతి





అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో లోక కళ్యాణార్థము,రాష్ట్రం అంతయూ సస్యశ్యామలంగా ఉండుటకు గాను మరియు పాడి పంటల అభివృద్ధి,సకల సౌభాగ్యల సమకూరు నిమిత్తం బుధవారం శ్రీ స్వామివారి సన్నిధిలో "కోటి తులసి పూజ" కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి పాల్గొన్నారు. కోటి తులసి పూజకు విచ్చేసిన శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి మందుగా శ్రీ స్వామివార్ని దర్శించుకొని అనంతరం "కోటి తులసి పూజ" లో పాల్గొన్నారు.

వీరికి దేవస్థానం చైర్మన్ ఐ.వి.రోహిత్, కార్యనిర్వహణాధికారి వేంద్ర. త్రినాధరావు,పిఆర్వో కొండలరావు మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు స్వాగతం పలికారు. కోటి తులసి పూజలో భక్తులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీ గెలుపుకు కార్యకర్తలే కీలకం

### తెలుగుదేశం పార్టీ మండల సమావేశంలో మాజీ మంత్రి కిరణ్ శ్రావణ్ కుమార్









పాడేరు : పెదబయలు మండలం లో తెలుగుదేశం పార్టీ మండ ల స్థాయి విస్తృత స్థాయి సమావేశం సికరి సుకుమారి. ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్. మాట్లాడుతూ పార్టీ గెలుపుకు కార్యకర్తలే కీలకమని కలిసి పనిచేయాలని మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి రాష్ట్రానికి గిరిజన ప్రాంతానికి అభివృద్ధి చేసింది ఏమీ లేదని గిరిజన ప్రాంత అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగిందని కొత్తగా గిరిజన ప్రాంత అభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులు ఏమీ చేయలేదని వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలకు కష్టాలు తప్ప ఈ ప్రభుత్వం వల్ల ఎవరికీ ఆనందం లేదని ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల నిత్య అవసరాల ధరలు పెరిగిపోయాయని హౌసింగ్ పెండింగ్ బిల్లులు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని కొత్తగా ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేని పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని ఓటు వేసి గెలిపించిన ప్రజలే నేడు వైసీపీ ప్రభుత్వానికి ఎందుకు గెలిపించ ము అని తల పట్టుకుంటున్నారు అని ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీకి విజయం ఖాయమని నిత్యం ప్రజలతో మమేకమై ఉండాలని ఎంపీటీసీ సర్పంచ్ అభ్యర్థులకు దిశా నిర్దేశం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ చేశారు అంతకు ముందు తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు సికరి సన్యాసిదొర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరము పోయిపల్లి. అడుగులుపుట్టు. పంచాయతీల నుండి తెలుగుదేశం పార్టీలో కొంత మంది చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ (ఎంపీపీ) కొండయ్య .మాజీ సర్పంచ్ త్రినాధ్. లొట్టి రామ్మూర్తి. చిన్ని. మాజీ (జెడ్పిటిసి) ప్రేమ కార్. (ఎంపీటీసీలు) సింహాచలం. అప్పారావు. రాజారావు. భూషన్ రావు. వంతల (ఎంపీటీసీ) (సర్పంచ్ లు) అభ్యర్థులు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఈనెల 26 నుంచి జనవరి 13 వరకు
# వివేకానందుని జయంతోత్సవాలు

- ప్రతీ రోజు నిత్య అన్నదాన సేవా కార్యక్రమం..
- బియ్యం బస్తాలు వితరణగా అందజేసిన వి.వి.రమణ మూర్తి
- జయంతోత్సవాల గోడ పత్రికలు, కరపత్రాలు విడుదల



విశాఖపట్నం : ఈనెల 26 నుంచి జనవరి 13 వరకు వివేకానందుని జయంతోత్సవాలను... ఘనంగా నిర్వహించనున్నట్లు.. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు వెల్లడించారు. 26 నుంచి 13 వరకు ప్రతీ రోజు నిత్య అన్నదాన సేవా కార్యక్రమాన్ని.. నిర్వహించనున్నట్లు తెలియజేశారు. నిత్య అన్నదాన మహా సేవా కార్యక్రమానికి.. లీడర్ దినపత్రిక ఎడిటర్ వి. వి. రమణ మూర్తి 9 బియ్యం బస్తాలను అందజేశారు. జయంతోత్సవాల గోడ పత్రికలు, కరపత్రాలు బుధవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు.

# వియస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ మరిన్ని సేవలు చేయాలి

### స్వాతి ప్రమోటర్స్ ఎండి. రమేష్ రెడ్డి



విశాఖపట్నం : వియస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరిన్ని సేవలు చేయాలని స్వాతి ప్రమోటర్స్ ఎండి. రమేష్ రెడ్డి అన్నారు బుధ వారం బిఎస్ లేఅవుట్ లో సింధూర గెస్ట్ హౌస్ లో వియస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవం మరియు మేడపాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ తరపునుంచి విశాఖ ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా మేడపాటి శ్రీనివాస్ రెడ్డి ఇ మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన అన్నారు ట్రస్ట్ చైర్మన్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపించింది కేవలం ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో స్థాపించడం జరిగింది అని ఆయన అన్నారు రానున్న కాలంలో తరపునుంచి మరిన్ని సేవలు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఇప్పటికే ట్రస్ట్ నుంచి పారిశుద్ధ్య కార్మికులకు .పిల్లలకు వృద్ధులకు. సహాయ సహకారాలు అందించడం చేయడం జరిగిందని మరిన్ని సేవలు చేసే దిశగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు ట్రస్ట్ కన్వీనర్ రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణ కమిటీ సభ్యులతో సమీక్షించే మరిన్ని సేవలు చేసే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు అనంతరం బ్లడ్ బ్యాంక్ నిర్వహించడం జరిగింది 30 మందికి డోనర్స్ ముందుకు వచ్చారని ఆయన అన్నారు అనంతరం పలువురు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి విబిఎస్ శ్రీనివాస్ రావు బాబి రెడ్డి ట్రస్ట్ ప్రతినిధి శ్యామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అన్న దాతల పొట్టగొట్టే
## నూతన వ్యవ సాయ చట్టాలను రద్దు చేయాలి




ములగాడ : అన్న దాతల పొట్టగొట్టే నూతన వ్యవ సాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని మల్కాపురం జోన్ సీఐటీయు డిమాండ్ చేసింది. బుధవారం కేంద్రంలోని బీజేపీప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సీఐటీయూ, డి వై ఎఫ్ ఐ, ఐద్వా, ఆధ్వర్యంలో 62,63 వార్డులలో కాకరలోవ,క్రాంతినగర్ త్రినాధ్ పురం, దుర్గానగర్, గుడివాడ అప్పన్న కాలనీ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన చట్టాలను తెచ్చి అన్నం పెట్టిన రైతు మెడకు ఉచ్చు బిగించడం దారుణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటువంటి విధానాలకు స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగ్గునాయుడు, లక్ష్మణ్ మూర్తి,పెంటరావు, పైడిరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 29వ తేదీ వరకు నవోదయ దరఖాస్తుల గడువు పెంపు

శ్రీకాకుళం : నవోదయ విద్యాలయంలో 6, 9వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల సమర్పణకు గడువును పొడిగించడం జరిగిందని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.గోవింద రావు తెలిపారు. ఈ మేరకు బుధ వారం ఒక ప్రకటన విడుదల చేస్తూ 6వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 29వ తేదీ వరకు, 9వ తేదీలో ప్రవేశానికి ఈ నెల 31వ తేదీ వరకు గడువు పెంచడం జరిగిందన్నారు. ఇప్పటికే 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ దరఖాస్తులో తప్పుల సవరణకు ఈ నెల 30,31 తేదీలలో అవకాశం కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులను www.navodaya.gov.in వెబ్ సైట్ ద్వారా సమర్పించవచ్చని చెప్పారు. సంశయాలు, వివరాలకు నవోదయ విద్యాలయాల ప్రిన్సిపాల్ ను సంప్రదించవచ్చని సూచించారు.

6వ తరగతిలో ప్రవేశానికి వచ్చే ఏడాది ఏప్రిల్ 10వ తేదీన, 9వ తరగతికి వచ్చే ఫిబ్రవరి 13వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. నవోదయ విద్యాలయంలో 2021 -22 విద్యా సంవత్సరానికి 6, 9వ తరగతులలో ప్రవేశానికి ఆన్ లైన్ లో దరఖాస్తులను ఆహ్వానించడం జరిగిందన్నారు. 2020 21 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేయవచ్చని తెలిపారు. నవోదయ విద్యాలయాల్లో బాలురు, బాలికలకు ప్రత్యేక హాస్టల్ సౌకర్యం, ఉచిత భోజన, వసతులు కల్పించడం జరుగుతుందని, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్.సి.సి,ఎన్.ఎస్.ఎస్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

జెఇఇ మెయిన్స్ వంటి పరీక్షలలో నవోదయ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధిస్తున్న సంగతి విదితమేనని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు జిల్లాలోగల నవోదయ విద్యాలయంలో చేరుటకు అర్హులని ఆయన వివరించారు. ప్రామాణిక విద్యను పొందుటకు నవోదయ విద్యాలయాలు ప్రత్యేక వేదికగా నిలుస్తాయని, ఈ అవకాశాన్ని ఆసక్తిగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పట్టాల పంపిణీ కార్యక్రమం సమన్వయంతో చేపట్టాలి

## - జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం : నగర పరిధిలో మంజూరు చేయబోతున్న టిడ్కో గృహాల పట్టాల రిజిస్ట్రేషన్లు, ఎల్.పి.సి.లు పంపిణీ కార్యక్రమం రిజిస్ట్రేషన్లు చేయడం వంటి కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, జయప్రదం చేయాలని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ఆయా శాఖల అధికారులను కోరారు. కార్పొరేషన్ సమావేశ మందిరంలో ఆమె, విశాఖపట్నం ఆర్.డి.ఓ., విశాఖ జిల్లా రిజిస్ట్రేషన్ల శాఖ డిప్యూటీ ఇన్స్ స్పెక్టర్ జనరల్, జోనల్ కమిషనర్లు, ఏ.పి.డి.లు, పి.డి. (యు.సి.డి.), తహశీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లతో కలసి పట్టాల పంపిణీ కార్యక్రమం సవ్యంగా నిర్వహించడానికి గాను సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో 24,192 టిడ్కో గృహాల మంజూరు మరియు రిజిస్ట్రేషన్లు ఈ నెల 25వ తేది నుంచి నిర్వహించవలసి ఉన్నందున వివిధ శాఖలు అధికార్లు, పని విభజన చేసుకొని సమన్వయంతో పనిచేసి, కార్యక్రమానికి ఎటువంటి అవరోధాలు ఏర్పడకుండా పనులు పూర్తిచేయాలని కోరారు. లబ్ధి దారులు ఎంపిక లాటరీ ద్వారా పూర్తిచేసి, 20వ తేది నాటికి జోన్ల కమిషనర్లకు అందజేయాలని పి.డి.(యు.సి.డి.)ని ఆదేశించారు. జోనల్ స్థాయిలో, బృందాలను ఏర్పాటు చేసి, రిజిస్ట్రేషన్ నిమిత్తం డాక్యుమెంటేషన్ పనులు 21వ తేది నుండి 23వ తేది వరకు జోనల్ కమిషనర్లు నిర్వహించాలని ఆదేశించారు. సంబంధిత లబ్దిదారులు, గృహాలు నిర్మించిన పరిధిలో గల తహశీల్దారుల వద్ద 25వ తేదీ నుండి రిజిస్ట్రేషన్లు నిర్వహించాలని తహశీల్దారులను కోరారు. రిజిస్ట్రేషన్లు చేసేవిధానం, తహశీల్దారులకు క్రొత్త గావున, రిజిస్ట్రేషన్ చేసే విధానంపై తహశీల్దారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని రిజిస్ట్రేషన్ల శాఖ డి.ఐ.జి. గారిని కోరారు. ముఖ్యంగా తహశీల్దార్లు రిజిస్ట్రేషన్ చేయబోతున్న భూమి వివరాలు 22ఎ క్రింద ఉన్నాయా లేదా అని పరిశీలించమన్నారు. నగర పరిధిలో గల సుమారు 8వేల ఎల్.పి.సి.లు కూడ ఇవ్వడానికి తగు చర్యలు చేపట్టాలని తహశీల్దారును కోరారు. 300 అడుగులు గల టిడ్కో గృహాలను ఒక్క రూపాయ విలువతో రిజిస్ట్రేషన్ త్వరితగతిన చేపట్టాలని ముఖ్యంగా ఈ సంఖ్య ఎక్కువగా గల అనకాపల్లి, గాజువాక సంబందిత జోనల్ కమిషనర్లు, తహశీల్దార్లు మరింత శ్రద్ద వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పి.డి.(యు.సి.డి.) వై. శ్రీనివాస రావు, ఆర్.డి.ఓ. కె.పి.కిషోర్, డి.ఐ.జి. (రిజిస్ట్రేషన్ శాఖ) నాగలక్ష్మి, అందరు జోనల్ కమిషనర్లు, ఏ.పి.డి.లు, తహశీల్దార్లు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, టిడ్కో హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం...

## నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

గాజువాక: జీవీఎంసీ 63వార్డ్ సింహగిరి కాలనీ లో ఒక మైనర్ బాలిక (7) పై మైనర్ బాలుడు(13) అత్యాచారానికి పాల్పడ్డాడు. గాజువాక పోలీస్టేషన్ పరిధిలో బుధవారం ఈ సంఘటన చోటుచేసుకుంది.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందితుని అదుపులోకి తీసుకున్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గాజువాక పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.



# దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి సహాయాన్ని అందించండి

## - పాతనగరంలోని సమస్యలపై స్పందించండి

## - నియోజకవర్గ సమస్యలపై జీవీఎంసీ కమిషనర్ సృజన తో ఎమ్మెల్యే వాసుపల్లి భేటీ




గ్రేటర్ కార్పొరేషన్ : విశాఖ దక్షిణ నియోజకవర్గ అభివృద్ధికి మహా విశాఖ నగర మున్సిపల్ కార్పొరేషన్ అన్ని విధాలా తమ సహాయ సహకారాలు అందజేయాలని కమిషనర్ సృజనను

విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ బుధవారం భేటీ అయ్యారు. నియోజకవర్గ సమస్యలను విపులంగా వివరించి, వినతి పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పాత నగరాన్ని అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో నియోజకవర్గంలోని అన్ని వార్డులలో నిరంతరం పర్యటన చేస్తూ ప్రజల దగ్గర్నుంచి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కారించాలనే దృఢ సంకల్పంతో దక్షిణ నియోజకవర్గ పరిధిలోని ఈ క్రింది పనులను మంజూరు చేయాలని కోరడ మైనది.

1) 50 కోట్లతో ఇందిరా ప్రియ దర్శిని మునిసిపల్ స్టేడియం పునరుద్ధరణ కొరకు డీపీర్ సమర్పించారు

(2) హాకర్స్ జోన్ నిమిత్తం 20 కోట్లతోలి స్టేడియం ఎదురుగా ఉన్న జనతా బజార్ పునరుద్ధరణ

(3) 10కోట్లతోలి క్వీన్ మేరీ హై స్కూల్ ఆధునికీకరణ

(4) 100కోట్లతోలి 60అడుగుల రోడ్డు వెడల్పు జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు

(5) క్రిస్టియన్, ముస్లిం శ్మశాన వాటికలు అభివృద్ధి చేయాలని

(6) అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కలిపించాలని

(7) ధోభీ-ఖానాల పునరుద్ధరణ

(8) జిమ్స్ లో ఆధునిక సదుపాయాలు రూపకల్పన

(9) ముఖ్యంగా ఏ పీ ఈ పీ డి సీ ఎల్ యూజీడీ కేబులింగ్ వల్ల పాడైన సీసీ రోడ్స్ & కాలువలు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మరియు కాలువలో నిల్వ ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తీసివేయాలని.

(10) స్కీం బిల్డింగులు మెట్లు & రిపైర్లు పునరుద్ధరణ

మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలని.

(11) 60లక్షలతో షాదీఖానాలి రెనోవేషన్ పని చేపట్టాలని.

(12) నవంబర్ నెలలో మంజూరు చేయాలని ఇచ్చిన పనుల ప్రతిపాదనలు లిరూ.6కోట్లతోలి మంజూరైన ఇంజనీరింగ్ వర్క్స్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని.

(13) 6.84 కోట్లతోలి 7 దేవాలయాలు పోర్ట్ వెంకటేశ్వర స్వామి, ఇసుక కొండ, జగన్నాధ స్వామి, విగ్నేశ్వర స్వామి, ఎరుకుమాంబ, ఓల్డ్ టౌన్ శివాలయం, కురుపాం మార్కెట్ 3 సత్రాలు అభివృద్ధి కార్యక్రమాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సిటీ మహిళ ప్రెసిడెంట్ గరికిన గౌరి, నిఖిలేష్ రాజ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.





*వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో పార్టీ నాయుకులు గోంప బాను నిర్వహణలో జగన్నన మహిళ మణుల సైన్యం ఆధ్వర్యంలో వై.యస్. షర్మిల జన్మదిన వేడుకలు జరిగియి. నగర పార్టీ అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్య కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమలో రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి రవి రెడ్డి , మొల్లి అప్పరావు , నగర అనుబంధ విభాగ అధ్యక్షులు బోని శివ రామ కృష్ణ , రాధ , యువ శ్రీ , శేశికల తదితరులు పాల్గొన్నారు.*

# కబ్జా కోరల్లో ఏదురువానిపాలెం ప్రభుత్వ స్థలాలు

## - పట్టించుకోని రెవెన్యూ వర్గాలు....?



గాజువాక: ములగాడ మండలం పరిధిలో ప్రభుత్వ భూములపై ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. కోట్ల విలువైన ప్రభుత్వ భూమిలో పాగ వేసి కబ్జాకు పాల్పడుతున్నారు. మండలం పరిధిలో తాహశీల్దార్ మొదలు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ వరకు చివరకు వీఆర్ఓ కూడా మహిళలే కావడంతో కబ్జాకోరులు పెట్రేగిపోతున్నారు. పచ్చని గిరులు సైతం పిండిఅవుతున్నాయి. ప్రభుత్వ స్థలాలు సైతం ఖాళీ అవుతున్నాయి. చట్టంలోని లోసుగులను సొమ్ముచేసుకుంటు జేబులు నింపుకుంటున్నారు. కబ్జాకోరలనుంచి విలువైన భూములను రక్షించవలసిన రెవెన్యూ వర్గాలు కుర్చేకే పరిమితమవుతూ చేతులు దులపుకుంటు న్నారు. రెవెన్యూ వర్గాలు నాలుగు రాళ్ళకోసం మధ్యవర్తులతో కక్కుర్తి పడి తలవంచడంతో కబ్జాకోరులకు అడ్డుకట్ట వేసే నాధుడే కరువైయ్యాడు. వివరాలలోకి వెళితే...... విశాఖ అర్బన్ జిల్లా ములగాడ మండలంనకు కూత వేటులో ఉన్న ఎదురువానిపాలెం సర్వేనెం.21 జీవీయంసీ 46వ వార్డు(58వార్డు కొత్తది) జీవీయంసీ మంచినీటి సరఫరా కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం వద్ద ఖాలీగా పభుత్వానికి చెందిన సుమారు 3ఎకరాలు స్థలం ఉంది. దీనిపై కన్నేసిన ఆక్రమణదారులు దర్జాగా పాగా వేసి రేకుల షెడ్లతోకూడిన ఇళ్ళను నిర్మించేసారు. అయితే గతంలో 2014లో ఇదే స్థలాన్ని గ్రామస్తుడు ఎదురు సన్యాసిరావు ఆక్రమించి 60నుంచి 100గజాలు చొప్పున ప్లాటులుగా విభజించి అమ్మకానికి పెట్టి సొమ్ము చేసుకున్నాడనే సమాచారంతో అప్పటి తాహాశీల్దార్ అడ్డు కట్ట వేసి ప్రభుత్వ స్థలానికి హెచ్చరిక బోర్డును వేసారు. అప్పట్లో ఈ స్థలాలను కొన్నకొంతమంది ఇటీవలే మళ్లీ తెరపైకి వచ్చి స్థలాలపై రేకుల షెడ్లతో ఇంటినిర్మాణం చేపట్టారు. విషయం తెలుసుకున్న స్థానికులలో కొంతమంది ఆక్రమణలు అడ్డగించారు. ఈ విషయాన్ని మండల తాహాశీల్దార్‌కు ఫిర్యాధు చేసిన తాహాశీల్దార్ కనీసం స్పందించలేదని స్థానికుల వాపోయారు. తీరా అది ప్రభుత్వ స్థలం కాదని, మా పరిధిలో లేదని తప్పించుకోవడానికి ప్రయత్నించడంతో స్థానికులు అవాక్కైయ్యారు. తాహాశీల్దార్ ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నరని అందుకే విలువైన భూములను రక్షించడంతో తత్సారం చేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం చేసారు. ఈ వ్యవహారంలో భారీ ముడుపులు రెవెన్యూ వర్గాలకు చేరినట్లు ప్రచారం సాగుతున్నట్లు స్థానికులు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన విలువైన ఈ భూములను కాపాడాలని లేని యెడల కబ్జాకోరల్లో చిక్కుకుంటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన తక్షణమే ఆక్రమణలను ఆపాలని, ప్రభుత్వ భూములను రక్షించాలని మండల తాహాశీల్దార్ ని స్థానికులు కోరుతున్నారు.

### దీనిపై ములగాడ తాహాశీల్దార్ బి.వి.రమణి వివరణ కోరగా.......



సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లామని సర్వేయర్ ద్వారా సర్వే చేపట్టామని రిపోర్టురాగానే తదుపరి చర్యలు చేపట్టి ఆక్రమణ లను తొలగిస్తామని తెలిపారు. ఇప్పటికే ఆక్రమించినవారికి హెచ్చరికలు జారీ చేసామని, పనులు ఆపాలని ఆదేశాలు జారీ చేసామని, ఆక్రమణలకు పాల్పడినవారు ఎంతటివారైన ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విషయంలో ఎవరి ప్రమేయం ఉన్నా తప్పక చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయాన్ని పై అధికారులు దృష్టి తీసుకెళ్ళి ప్రభుత్వ భూమిని కాపాడుతామని తెలిపారు.

# భూసమగ్ర సర్వేపై గ్రామసభ

గొలుగొండ : గొలుగొండ మండలం పుత్తడి గైరంపేట గ్రామ పంచాయతీ శివారు పల్లపు నాగేంద్ర పాలెం గ్రామంలో బుధవారం సమగ్ర భూసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల సర్వేయర్ చిన్నబాబు, సెక్రెటరీ సత్యం, ఉపసర్పంచ్ పత్తి రమణ, గ్రామ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సమీకృత నీటి పారుదల మరియు వ్యవసాయ పరివర్తన ప్రాజెక్ట్ (ఎపి11ఎటిపి) గురించి వర్క్ షాప్

భీమునిపట్నం : స్థానిక మత్స్య అభివృద్ధి అధికారి కార్యాలయంలో శారద వాలీ డెవలప్మెంట్ సమితి, అనకాపల్లి వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సమీకృత నీటి పారుదల మరియు వ్యవసాయ పరివర్తన ప్రాజెక్ట్ (ఎపి11ఎటిపి) గురించి సంబంధిత శాఖలైన మత్స్య శాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, నీటి పారుదల శాఖలకు చెందిన అధికారులు తో వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయ ప్రాజెక్ట్ అధికారి యు.అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎపి11ఎటిపి ప్రాజెక్ట్ ద్వారా చెరువు లపై ఆధారపడిన మత్స్యకారులకు కేప్టీవ్ సీడ్ నర్సరీల ఏర్పాటు, నిర్మాణం గురించి మరియు ఈ ప్రాజెక్ట్ ద్వారా చేపట్టుటకు అవకాశం ఉన్న వివిధ అంశాల కార్యాచరణ ప్రణాళిక గురించి వివరించారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ ఉప సంచాలకులు పి.లక్ష్మణరావు,మత్స్య శాఖ సహాయ సంచాలకులు టి.సుమలత, భీమిలి మత్స్య శాఖ అభివృద్ధి అధికారి పి.శ్రీనివాసరావు, ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్ ఆర్ నాగేశ్వరరావు,మండల వ్యవసాయాధికారిణి సంధ్యా రత్నప్రభ,మండల ఉద్యానవన అధాకారిణి జి.రాధిక,భీమిలి, ఆనందపురం, పద్మనాభం ,పెందుర్తి మండలాల కు చెందిన మత్స్య శాఖ విలేజ్ ఫిషరిస్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ శుద్ధ జలాలు

## - మంత్రి సీదిరి అప్పలరాజు



టెక్కలి : ఉద్దాన ప్రాంతంలోని పలాస, ఇచ్ఛాపురం నియోజవర్గ పరిధిలోని 807 గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇంటింటికి శుద్ధ జలాలు అందించే వైయస్సార్ సుజలధార బృహత్తర పథకం పనులకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర పశుసంవర్ధక, పాల ఉత్పత్తి, మత్స్యశాఖ మంత్రి డా, సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని వజ్రపుకొత్తూరు మండలం బెండి కొండపై ఎస్.డి. పి, ఎస్ డి ఎస్ నిధులు అంచనా వ్యయం రూ.700 కోట్లతో నిర్మించనున్న ఉద్దానం సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకం 150 కే ఎల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులకు రాష్ట్ర డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ తో కలిసి భూమిపూజ నిర్వహించారు. అనంతరం బెండి జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి డా, సీదిరి రాజు మాట్లాడుతూ వైఎస్ఆర్ సుజలధార ప్రాజెక్టు కింద గిరిజన గ్రామాల తో పాటు ఇంటింటికి పైప్ లైన్ ద్వారా శుద్ధ జలాలు అందించి శాశ్వత పరిష్కారం చూపించనున్నామన్నారు. అందులో భాగంగా హిరమండలం రిజర్వాయర్ ద్వారా మిగులు జలాలను వినియోగించుకొని నియోజకవర్గాల్లోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామాల్లోని రక్షిత మంచినీటి పథకాలకు అనుసంధానం చేసి గ్రామాలకు తాగునీరు అందించను న్నామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు శుద్ధ జలాలు అందించి కిడ్నీ వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర లో ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రజల గుండెచప్పుడు విన్నారని అందులో భాగంగానే పలాస లో 200 పడకల కిడ్నీ రీసెర్చ్ ఆసుపత్రి ని మంజూరు చేశారని అన్నారు. అలాగే పలాస డయాలసిస్ సెంటర్ లో పడక ల సంఖ్య పెంపు, హరిపురం లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి రూ.2.50 కోట్లతో ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల 15 వేలు పింఛను అందిస్తున్నారన్నారు. నాడు నేడు క్రింద అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నామని చెప్పారు. మత్స్యకారులు కోరికమేరకు మండలంలోని మంచినీళ్ల పేట జట్టీ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. రెండు నెలల్లోగా భావనపాడు పోర్టు టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదగా పనులను ప్రారంభించి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి వలసల నివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిసిఎమ్ సి చైర్మన్ పిరియా సాయిరాజ్, పలాస ఏ ఎమ్ సి అధ్యక్షులు పి.వి.సతీష్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ అందాల శేషగిరి, పలాస , వజ్రపుకొత్తూరు పిఏ సిఎస్ అధ్యక్షులు మాధవరావు, దువ్వాడ మధు కేశ్వర రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ టి.శ్రీనివాస రావు, ప్రాజెక్ట్ మేనేజర్ లు శాంతి కుమార్, వెంకటేశ్వరరావు, డీ ఈ ఈ లు ఆశాలత, రజాక్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనా రాజధాని విశాఖ లో చిత్రపరిశ్రమకు ఊతమిస్తాం

- దానికి అవసరమైన ప్రణాళికను సిద్ధం చేస్తాం
- ఇదే విషయాన్ని గతంలో ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన రెడ్డి , తాజాగా విజయసాయి రెడ్డి చెప్పారు
- అందుకు అనుగుణంగానే రంగప్రవేశం చేశా - లోకల్ టాలెంట్ కి అగ్రతాంబూలం ఇచ్చా..
- కరణం ధర్మశ్రీ పోలీసు కమిషనర్ గా, గొల్ల బాబూరావు తండ్రిగా పాత్రాభినయం చేయనున్నారు

## - రౌడీ బేబీ చిత్ర ప్రారంభంలో విశాఖ ఎంపీ, చిత్ర నిర్మాత ఎంవీవీ సత్యనారాయణ



విశాఖపట్నం : పరిపాలనా రాజధాని గా రూపాంతరం చెందిన విశాఖ నగరంలో చలన చిత్ర పరిశ్రమకు వనరుల కొరత లేదని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. లోకల్ టాలెంటెడ్ యువతకు ఊతమిస్తూ, విశాఖ నగరం లో నిర్మిస్తున్న రౌడీ బేబీ చలన చిత్ర ముహూర్తపు షాట్ ప్రారంభోత్సవం లో ఆయన మాట్లాడారు. తాను నిర్మాత గా , జి. నాగేశ్వర రెడ్డి డైరెక్టర్ గా తెరకెక్కించబోతున్న ఈ చిత్రం లో సందీప్ కిషన్ , నేహా శెట్టి తారాగణం గా ఉన్నారన్నారు. కోన వెంకట్ సారథ్యం లో నిర్మిత మయ్యే ఈ చిత్రం షూటింగ్ ను పూర్తిగా విశాఖ లో చేస్తున్నామన్నారు. ఒక్క సీన్ కూడా విశాఖ ను దాటి తాము తీయడం లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి గతంలో చలన చిత్ర పరిశ్రమకు విశాఖ అనుకూలమన్న విషయాన్ని ప్రస్తుతించామన్నారని, ఇదే విసహాయాన్ని తాజాగా రాజ్య సభ సభ్యులు విజయ సాయి రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తానే ఓ అడుగు ముందుకు వేసి రౌడీ బేబీ చిత్రాన్ని నిర్మిస్తున్నానని అన్నారు. పూర్తి హాస్య భరిత కథాంశం గా సాగే ఈ చిత్రం అందరి ఆదరాభి మానాలు పొందు తుందని ఆకాంక్షిస్తున్నా మన్నారు. ఈ క్రమంలో ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ , హీరో హీరోయిన్ లతో ప్రారంభ షూట్ ను ఎంపీ తొలి షాట్ కొట్టి ప్రారంభించారు. అసభ్యతకు తావులేకుండా ఆద్యంతం ఈ చిత్రం కొనసాగుతుందన్నారు. ఫిబ్రవరి నాటికి షూటింగ్ పూర్తి అవుతుందని, మార్చి , ఏప్రిల్ నాటికి పోస్ట్ ప్రొడక్షన్ పూర్తవుతుందని అన్నారు. తదుపరి మే నెలలో చిత్ర విడుదలకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కరణం ధర్మశ్రీ పోలీసు కమిషనర్ గా, గొల్ల బాబూరావు తండ్రి పాత్రలో అలరించనున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్, కరణం ధర్మశ్రీ, తిప్పల నాగిరెడ్డి, గుడివాడ అమర్ నాథ్, వాసుపల్లి గణేశ్ కుమార్, అన్నంరెడ్డి అదీప్ రాజ్, తైనాల విజయ్ కుమార్, జీ వెంకటేశ్వరరావు( సహ నిర్మాత), వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్,తిప్పల దేవన్ రెడ్డి, 14వ వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కశారి అనిల్ కుమార్ రాజు, సీనియర్ నాయకులు కిరణ్ రాజు,రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్, నర్సీపట్నం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పృధ్వి, సింకా గ్రూప్ అధినేత సింకా, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మఒడి విద్యార్థుల వివరాల నమోదుకు
# ఈనెల 19 వరకు గడువు పెంపు

విశాఖ సిటీ : జిల్లాలో గల అన్ని యాజమాన్యములనందు గల పాఠశాలల ప్రదానోపాధ్యాయులకు తెలియజేయునది ఏమనగా అమ్మ ఒడి కార్యక్రమములో భాగంగా విద్యార్థుల యొక్క వివరముల నమోదు మరియు సవరణలకు తేది 19.12.2020 సాయంత్రం 5.00 గం.ల వరకు గడువు పెంచినట్లు పాఠశాల విద్యా సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ వారు తెలియజేశారు.

కావున ఇంకనూ ఏ పాఠశాలలోనైనా విద్యను అభ్యసించుచున్న విద్యార్థుల వివరములు నమోదు కాని యెడల సంబంధిత వెబ్ సైట్ నందు నమోదు/సవరణలు అయ్యేటట్లు తగుచర్య తీసుకొనవలసిందిగా కోరడమైనది. మరియు శతశాతం విద్యార్థుల యొక్క వివరములు నమోదు/సవరణలు తేది 19.12.2020 సాయంత్రం 5.00 గం.ల లోగా పూర్తి చేయవలసిందిగా జిల్లాలో గల అన్ని యాజమాన్యముల పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించడమైనది.

అర్హత గల విద్యార్థుల యొక్క వివరములు తేది 20.12.2020 న ప్రకటించుట జరుగునని జిల్లా విద్యాశాఖాధికారి, బి.లింగేశ్వర రెడ్డి తెలియజేశారు.

## తొలిటెస్టు తుదిజట్టును
# ప్రకటించిన భారత్

న్యూఢిల్లీ : ఆస్ట్రేలియాతో నాలుగు టెస్టుల సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా రేపటి నుంచి ప్రారంభం కానున్న తొలి డే/నైట్ టెస్టుకు తుది జట్టును భారత్ ప్రకటించింది. ఓపెనర్లుగా మయాంక్ అగర్వాల్, పృథ్వీ షాబీ వికెట్‌కీపర్‌గా వృద్ధిమాన్ సాహా జట్టులో చోటు సంపాదించారు. కేఎల్ రాహుల్‌కు చోటు దక్కలేదు. మయాంక్‌తో పాటు శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్ ఆరంభిస్తాడని జోరుగా వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ ప్రస్తుత ప్రణాళికలో లేరని మీడియా సమావేశంలో కోహ్లీ తెలిపాడు.

కాగా, భారత్ నలుగురు స్పెషలిస్ట్ బౌలర్లతో బరిలోకి దిగుతోంది. పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి, ఉమేశ్ యాదవ్, స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ జట్టులో ఉన్నారు. పార్ట్‌టైమ్ బౌలర్‌గా హనుమ విహారి అందుబాటులో ఉంటాడు. **జట్టు వివరాలు** : విరాట్ కోహ్లీ (కెప్టెన్), మయాంక్ అగర్వాల్, పృథ్వీ షా, చెతేశ్వర్ పుజారా, అజింక్య రహానె (వైస్ కెప్టెన్), హనుమ విహారి, వృద్ధిమాన్ సాహా (వికెట్‌కీపర్), ఉమేశ్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి, రవిచంద్రన్ అశ్విన్

# క్రాంతినగర్ సచివాలయంలో పింఛన్ల భాగోతం....?

- చోద్యం చూస్తున్న జోన్-4 జెడ్సీ....!
- అనర్హుల జాబితాలో వాలంటీర్ల బంధువులు...?
- ప్రభుత్వ ఖజానాకు భారీగా చిల్లులు...!
- సూత్రదారులైన సి ఓ అన 'కొండమ్మ' పుత్ర'రత్నం'లపై చర్యలు శూన్యం...?


Rc.No.42/2018/B2 Dt.2.06-2020

O/o. PD - DRDA - Visakhapatnam

From
Sri.V Visweswara Rao, M.A.M.A.(Edu)
Project Director,
DRDA Visakhapatnam

To
The Chief Executive Officer,
SERP, Govt.of A.P.,
Vijayawada.

Sir,

Sub :- YSR Pension kanuka – 79 Pension recommended for change of category who are eligible from Disabled to other category – Action Requested - Regarding.

Ref :- Letter No.425/H1/UCD/GVMNC Dated. 27-05-2020 of Zonal Commissioner, – Zone 4, GVMC Visakhapatnam.

&&&&&

I invite your kind attention to the reference cited stating where in the Zonal Commissioner,GVMC-IV have send a proposal stating that the following 79 pensioners are not eligible for pension and are taking Disabled pensions. After verification by the Ward Voluntaries and Ward welfare Secretaries certain ineligible pensioners are identified.

In this connection, it is submitted those who are eligible for other category of pensions may be converted to that pension and the remaining ineligible pensions may be deleted.

Hence, the letter given the Zonal Commissioner, GVMC-IV, Vsp is herewith enclosed and the data is sent in the excel format for your kind perusal and for further necessary action.

Your faithfully,
Project Director,
DRDA., Visakhapatnam.

Copy submitted to the Commissioner, GVMC for kind perusal and favour of information
Copy to P.D., UCD Visakhapatnam for information.

జెడ్సీ సింహాచలం పై అధికారులకు పంపించిన లేఖ

గాజువాక: అవినీతిరహిత పాలనే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం అడుగులు వేస్తున్న...... అక్రమాలకు అవినీతికి చోటులేదని, నిజమైన లబ్ధిదారులకే ప్రయోజనాలు అంటూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పదే పదే సందేశాలిస్తున్న.... అమలు చేయవలసిన కొంతమంది అధికారులు 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరిస్తు... చేతివాటం ప్రదర్శిస్తు.... ప్రభుత్వ ఆదేశాలకు తూట్లు పొడుస్తున్నారు. లబ్దిదారులను గుర్తించడంలో విఫలమవుతూ... ఏకంగా అనర్హులకు పెద్దపీట వేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి సమాచారం ఉన్న అధికారులు చోద్యం చూడడం... పింఛన్లసొమ్ము కాజేస్తున్నవారిలోవాలంటీర్ల బంధువులే కావడం గమనార్హం. వెరసి ప్రజాధనం దుర్వినియోగం. ప్రభుత్వ ఖజానాకు భారీ చిల్లులు పడుతున్నాయి. నిజమైన లబ్దిదారులకు ఎదరుచూపులే మిగిలుతున్నాయి.... "అనర్హులకు....ఫించన్లు "అంటూ జోన్-4 క్రాంతినగర్ సచివాలయం 1086348లో దివ్యాంగుల ముసుగులో అక్రమ పింఛన్ల పంపిణీ వ్యవహారంపై "విజయభాను"లో కథనం వెలువడిన సంఘతి తెలిసిందే. అయితే దీనిపై స్పందించ వలసిన సంబంధిత అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం వెనుక భారీ కుంభకోణం దాగివుందనే వాదన వినబడుతుంది. క్రాంతినగర్ సచివాలయంలో సుమారు 380 మంది అర్హులలో వృద్ధులు 125మంది,విడో140మంది, ఒంటరిమహిళ 12, అంత్యోదయ4, వికలాంగులు 43 (దృవపత్రాలు సక్రమంగా ఉన్నవి) దివ్యాంగుల ముసుగులో అనర్హులుగా పింఛన్లు పొందుతున్నవారు 58(ఎటువంటి పత్రాలు జతచేయని) ఉన్నారు. సగానికిపైగా పక్కదారి పడుతున్న ప్రభుత్వ పింఛన్లలలో జోన్-4జెడ్సీ, ఎపిడిలకు భారీగా అందుతుం డడల వలనే అవినీతికి పాల్పడిన వారిని వెనకేసుకోస్తున్నారనే అరోపణలు వ్యక్తం మవుతున్నాయి. రెండేళ్ళుగా...కోటి యాబైలక్షల దుర్వినియోగం అవతూ జరుగుతున్న భాగోతంపై సూత్ర దారులైన సిఓ అనం'కొండ'మ్మ పచ్చనేత పుత్ర'రత్నం' లపై ఇంతవరకు చర్యలు తీసుకోకుండా సంబంధిత అధికారులు, జెడ్సీ మౌనం వెనుక అంతర్యం ఏమిటని ప్రశిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఎందుకు చేతులు దులుపుకుంటున్నారోనని పలువురు ప్రశ్నిస్తున్నారు. సమస్త వివరాలన్నీ ఉన్నా, అవినీతి దస్త్రాలను పై అధికారలుకు చేరవేయకుండా తత్సారం చేస్తున్న జెడ్సీ పాత్రపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఎప్పటికప్పుడు క్రింది స్థాయి వాళ్ళ నుంచి సమాచారం చేరుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న జెడ్సీ పాత్రపై సర్వత్ర విమర్శలు వినబడుతున్నాయి. పైగా పై అధికారులకు లేఖ రాసి చేతులు దులుపుకోవడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి జరిగిందనే వాదన బలంగా వినిపిస్తుంది. అవినీతి, అక్రమాలను నిర్మూలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం జెడ్సీ ఉన్న ఆదిశగా చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ సొమ్ముకు చిల్లులు పడుతున్న ఈ భాగోతంను కట్టడి చేసి, నిజమైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలను చేరేవిధంగా అనర్హులకు వేటువడేవిధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేని యెడల వైకాపా పార్లమెంటు సభ్యులు విజయసాయిరెడ్డికి ఫిర్యాదు చేస్తామని సొంతపార్టీలోనే కొంతమంది నేతలు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

నియోజకవర్గానికి పెద్ద దిక్కుఅయిన మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ మళ్ళా విజయప్రసాద్ కూడా ఈ విషయంలో మౌనం వహించడం వెనుక అంతర్యమేమిటని ప్రతిపక్షపార్టీలకు చెందిన కొంతమంది నాయకులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి చెందిన కోట్ల సొమ్ము ఇలా దుర్వినియోగంపాలైన మౌనం వీడని మళ్ళా అవినీతి పరులకు కొమ్ముకాస్తున్నారనే వాదన వినిపిస్తుంది. ఇప్పటికైనా జరిగిన తంతును పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని నిజమైన లబ్దిదారులకు న్యాయం చేయాలని స్థానికులు పలువురు కోరుతున్నారు.

### నమోదు, తొలగింపు మా చేతులలో లేదు....
### జోన్-4జెడ్సీ పొందూరు సింహాచలం:



పింఛన్లు పంపిణీలో జరుగుతున్న అవకత వకలను గుర్తించా మని, అయితే పై అధికా రుల కు, డిఆర్ డిఏ విభాగానికి ఈ విషయాన్ని తెలియ జేసామని దీంతో ఒక నెల అనర్హులకు ఇవ్వ కుండా పింఛన్లు లాగిన్ నుంచి తొలగించిన మరల యదార్ధస్థితిలోనే అనర్హులకు పించన్లు పింపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ అనర్హులపై వేటు వేయాలని అనర్హుల జాబితాతో కూడిన లేఖను డిఆర్ డిఏ విభాగానికి సిఫార్సు చేసామన్నారు. అయినా ఇంతవరకు దీని పై ఎటువంటి చర్యలు తీసుకోలేదని, యాధాస్థితిగా అనర్హులు పింఛన్లు పొందుతున్నారని అయితే దీనికి సంబంధించిన నమోదుగాని, లేదా తొలగింపుగాని మా చేతులలో లేదని, ఈ వ్యవహారమంతా అమరావతిలో ప్రభుత్వ ప్రధాన విభాగంలోని అధికారుల చేతులలోనే ఉంటుందని జెడ్సీ సింహాచలం వివరణ ఇచ్చారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com